

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 19 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 20




# పైసలు పాయే.... పదవీ రాకపోయే...

ఓటమి తో డీలాపడిన మున్సిపల్ అభ్యర్థులు

ప్రచారం కోసం చేసిన అప్పులు తీర్చడం ఎలా ?

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:** పైసలు పోయే... పదవీ రాకపోవడంతో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఓటమి పాలవడంతో అప్పు ఎలా తీర్చాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. పైసలు పాయే... పదవి రాకపాయేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పోటా పోటీగా ఖర్చు చేశారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు డబ్బులు, మద్యంతో పాటు విలువైన బహుమతులు అందచేశారు. ఓటకు భారీ ఎత్తున నగదు పంపిణీ చేశారు. చాలా మంది ఆస్తులను విక్రయించగా, మిగతా 2లో..

## కొమ్మాల జాతర విజయవంతం చేయాలి



2 లో

అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి - కొండా సురేఖ

జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కొండా



8 లో

## లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు

భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

కమలాపురం క్రాస్ సమీపంలో

## రోడ్డు ప్రమాదం

ఎదురెదురుగా ఢీకొన్న రెండు బైకులు

ఇద్దరు అక్కడికక్కడే మృతి

రెండు గ్రామాల్లోనూ విషాదం

జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించిన మృతదేహాలు

కేసు దర్యాప్తు చేస్తున్న భూపాలపల్లి పోలీసులు



4 లో



3 లో

## న్యాయవాదుల రక్షణ చట్టంపై హైకోర్టు బార్ లో సమావేశం

తెలంగాణ జిల్లాల బార్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరు

## పోలీస్ క్రీడల్లో జైత్ర యాత్ర కొనసాగిస్తూ వరంగల్ కమిషనరేట్




2 లో

# పైసలు పాయే... పదవీ రాకపోయే...

మొదటి పేజీ తరువాయి..

కొందరు మరి అప్పు తీసుకొచ్చారు. ఓటమి పాలయ్యాక అప్పులే మిగిలాయని సన్నిహితుల వద్ద వారు వాపోతున్నారు.

### ఖర్చుకు వెనుకాడలేదు...

కౌన్సిలర్ల గా పోటీకి దిగిన అభ్యర్థులు పోటా పోటీగా ఖర్చు చేశారు. కౌన్సిలర్ పదవి దక్కించుకో వడానికి వ్యూహం పన్నారు. దీంతో అభ్యర్థులు భారీ ఎత్తున ఖర్చు చేశారు. అయినా ఫలితం తీరా రాకపోవడంతో ఆందో ళన కు గురవుతున్నారు. అయితే ప్రధాన పార్టీల తరుపు పోటీ చేస్తే గెలుపు నల్లేరు పై నడక అని భావించిన కొందరు ఓటమి చెందారు. తమ ఓటమికి దారి తీసిన పరిస్థితులపై విశ్లేషించుకున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అనుకూల, ప్రతికూల ఫలితాల పై అభ్యర్థులు బేరీజు వేసుకుంటున్నారు. ఎన్నికల సమయంలో తమకు చెయ్యిచ్చిందెవరు? చేయూతనిచ్చిందెవరు ? అన్న విషయంలో ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా నగదు పంపిణీ తమ క్యాంపులో ఉంటూ ప్రత్యర్థికి సహకరించిన వారెవరనే కారణాలను నిగ్గు తేల్చే పనిలో పడినట్లు సమాచారం. పార్టీలో ఉంటూ రెబల్స్ కు సహకరించిన వారిని గుర్తించి వారి వివరాలతో కకూడిన జాబితా సిద్ధం చేసుకుంటున్నారు. వారిపై తమ అధిష్ఠానికి ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

## కొమ్మాల జాతర విజయవంతం చేయాలి

గీసుగొండ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లాలోనే ప్రసిద్ధమైన మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతరను విజయవంతం చేయాలని అటవీ, పర్యావరణ,దేవాదాశాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.కొమ్మాల జాతర ఈనెల 25 నుండి మార్చి ఉగాది వరకు జరగనున్న సందర్భంగా జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్ ను మంత్రి సురేఖ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతరను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని,జాతరకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సామాజిక సేవాకార్యకర్త అల్లం బాలకిషోర్ రెడ్డి,గీసుకొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ కక్కెర్ల శ్రీనివాస్,ఈఓ పి.ప్రసాద్,పూజారులు విష్ణు,రామచార్యులు,తదితరులు పాల్గొన్నారు.

## 11/33 విద్యుత్ లైన్ ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు



శాయంపేట, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండలంలోని మాందారిపేట గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు నూతనంగా 11/33 కె.వి విద్యుత్తు లైను ఏర్పాటు చేయుటకు సిద్ధపడగా విద్యుత్ లైన్ ఏర్పాటు విషయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాందారిపేట ప్రధాన రహదారి ప్రక్కన పేద ప్రజలు నివసిస్తున్న ఇండ్లపై నుంచి విద్యుత్ శాఖ అధికారులు 11/33 కరెంటు లైన్ వేయడానికి చర్యలు చేపట్టారు.ఇందుకు స్థానిక ప్రజలు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.గతంలో పెద్దమ్మ కుంట చెరువు మార్గం గుండా వెళ్లే పాత విద్యుత్ లైన్ యథాతథంగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రధాన రహదారి పక్కన కొత్త లైన్ వేయడం వల్ల భవిష్యత్తులో రహదారి విస్తరణ జరిగితే తమ ఇండ్లకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అదనంగా, నివాసాలపై నుంచి హైటెన్షన్ లైన్ వెళ్లడం ప్రమాదకరమని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారుల సమాచారంతో స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాల వారిని సమాధానపరిచే ప్రయత్నం చేశారు. ప్రజలు తమ అభ్యంతరాలపై నిలదీయడంతో రెండు రోజుల్లో గ్రామస్థులతో చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం కనుగొనాలని విద్యుత్ అధికారులకు సూచించారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు. గ్రామ ప్రజలు పాత లైన్ ఎలా ఉందో అలాగే కొనసాగించాలని, తమ భద్రతకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు. సమస్యపై విద్యుత్ శాఖ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సి ఉంది.

# పోలీస్ క్రీడల్లో జైత్ర యాత్ర కొనసాగిస్తూ వరంగల్ కమిషనరేట్

హనుమకొండ సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య: సైబారబాద్ కమిషనరేట్ లో మంగళవారం ప్రారంభమైన రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు రెండవ రోజైన బుధవారం తమ జైత్ర యాత్రను కొనసాగించారు. ఈ క్రీడల్లో ఇప్పటి వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్కు చెందిన క్రీడాకారులు మొత్తం 33 పతకాలను సాధించగా ఇందులో 6 స్వర్ణ పతకాలు,14 రంజిత పతకాలు , కాంస్య పతకాలు 13 ఉన్నాయి. ఇప్పటి వరకు సాధించిన పతకాల్లో అర్చరీ క్రీడల్లో మూడు విభాగాల్లో మొత్తం 9 పతకాలను సాధించగా ఇందులో ఎస్.ఐ గైక్వాడ్ అనిల్ కుమార్ మూడు స్వర్ణ పతకాలు, కానిస్టేబుల్ పి.చలపతి మూడు రజిత పతకాలను గెలుచుకోగా, మరో ఆర్చరీ





క్రీడాకారుడు ఎల్. రాహుల్ మూడు కాంస్యం పతాకాలను గెలుచుకున్నారు. కరాటే క్రీడలో సిసిఎస్ కానిస్టేబుల్ నరసింహ ఒక స్వర్ణం పతకంతో పాటు, రజితం, కాంస్య పతకాలను గెలుచుకున్నాడు, జూడో క్రీడలో ఏ ఆర్ ఏఎస్ఐ రవి, కానిస్టెబుళ్ళు రవి, కొండ నవీన్, చంద్రశేఖర్, హరీష్లు నాలుగు రజిత పతకాలను గెలుచుకోగా, స్విమ్మింగ్ క్రీడలో మహిళా ఎస్.ఐ సాయి దివ్య కాంస్య పతాకాన్ని సాధించింది. అథ్లేటిక్స్ విభాగంలో రిలే పరుగులో మహిళలు రజిత పతకం గెలుపొందగా, పురుషుల విభాగంలో కాంస్య పతాకాన్ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందనలు తెలిపారు.

# పైడికాల్వ ఆయకట్టు రైతుల్లో ఆనందం

### కాల్వ మరమ్మతులు పూర్తి

### ఎమ్మెల్యే,ఐబి ఈఈ, సర్పంచ్ లకు కృతజ్ఞతలు

### తెలిపిన ఆయకట్టు రైతులు

గణపురం రూరల్, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: గణప సముద్రం సరస్సు పైడి కాలువ రైతుల్లో ఆనందం వ్యక్త మైంది. పైడి కాల్వ మొత్తం చెత్తాచెదారం ప్లాస్టిక్ తో పాటు మట్టి పేరుకుపోవడంతో పెద్దమ్మ కుంట ఆయకట్టు రైతులు స్థానిక సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లను కలిసి పరిస్థితి వివరించడంతో సర్పంచ్ పైడికాల్వ పరిస్థితిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఐబి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో గత నాలుగు రోజులుగా పైడి కాలువకు మరమ్మతులు చేపట్టారు. కాల్వ పూర్తిగా కూరుకు పోవడంతో పాటు చెరువు నుండి సాగునీరు పెద్దమ్మ కుంటకు చేరకపోవడంతో సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు ప్రత్యేకంగా జెసిబి ని ఏర్పాటు చేసి రైతుల సహకారంతో కాలువలో మట్టి చెత్త ప్లాస్టిక్ ను తొలగించారు. మంగళవారం నుండి సాగునీరు సజావుగా పెద్దమ్మ కుంటకు చేరడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమయింది. సాగునీటి సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడం తో





సకాలంలో స్పందించి మరమ్మతులు చేపట్టి తమ పంటలను కాపాడిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఐబి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్, గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# న్యాయవాదుల రక్షణ చట్టంపై హైకోర్టు బార్ లో సమావేశం

### తెలంగాణ జిల్లాల బార్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరు

వరంగల్ లీగల్: 18 ఫిబ్రవరి: మేజర్ న్యూస్ (సూర్య)న్యాయవాదులపై దాడులు, హత్యలు పెరిగిపోతున్న వరుస సంఘటనల నేపథ్యంలో న్యాయవాదుల రక్షణ చట్టంపై రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణలోని అన్ని జిల్లాల బార్ అసోసియేషన్ల అధ్యక్ష, కార్యదర్శులతో హైకోర్టు బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో మంగళవారం సమావేశం నిర్వహించారని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ తెలిపారు.సమావేశంలో ముఖ్యంగాన్యాయవాదుల భద్రత, గౌరవం, సంక్షేమం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించిన అనంతరం సమావేశం ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించిందని తెలిపారు. తీర్మానాలు ఈ విధంగా ఉన్నాయిఒక వారంలోగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలసి, న్యాయవాదుల భద్రత,గౌరవం, రక్షణ కోసం తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి సహా,రాబోయే రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాలని,బడ్జెట్ సమావేశంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకొనని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా న్యాయవాదులు రాష్ట్రస్థాయి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని, అందులో భాగంగా చలో అసెంబ్లీ కార్యక్రమంని ర్వహించాలని సమావేశం తీర్మానం చేసిందన్నారు.ఈ క్రమంలో అడ్వకేట్స్ ప్రొటెక్షన్ ఆక్ట్ అమలు కోసం వేగంగా చర్యలు చేపట్టేందుకు ఈ వారంలోనే సంయుక్త కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేయాలని సమావేశం తీర్మానించిందని రాష్ట్రవ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్లు సదరు తీర్మానా లకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయని సుదీర్ తెలిపారు.ఈ సమావేశంలో వరంగల్ బార్



అసోసియేషన్ తో సహా హనుమకొండ, తొర్రూర్ బార్ అధ్యక్షులు పులి సత్యనారాయణ, ఎ. ముకుంద రావు,హనుమకొండ ప్రధాన కార్యదర్శి కొత్త రవి,సంయుక్త కార్యదర్శులు ముసిపెట్ల శ్రీధర్ గౌడ్, ఎం.కె. అంబేద్కర్, న్యాయవాది రాచకట్ల కృష్ణ హాజరయ్యారని తెలిపారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ను కలిసిన ఫెడరేషన్ ప్రతినిధులు తెలంగాణ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ను ఫెడరేషన్ ప్రతినిధులు లక్కినేని సత్యనారాయణ, వలుస సుధీర్ , ముకుందరావు ఇతర సభ్యులు కలిసి న్యాయవాదుల రక్షణ సంక్షేమం కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

## ప్రతి పోటీలో ప్రతిభ చాటుతున్న ఆదర్శ పాఠశాల విద్యార్థులు

### టాలెంట్ టెస్ట్ లో ప్రధమ,తృతీయ స్థానాలలో గెలుపొందిన విద్యార్థులు

నెల్లికుదురు ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్(సూర్య) ఇటీవలె క్రమంగా నిర్వహిస్తున్న ప్రతిభ పోటీలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తూ మండల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భౌతిక సామాన్య శాస్త్ర విభాగం మండల విద్యాశాఖ అధికారి రాందాస్ ఆధ్వర్యంలో మండల ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈపోటీలలో మండలంలోని పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ఆదర్శ పాఠశాల విద్యార్థులలో ప్రథమ బహుమతి సింగరం దీక్షిత్ తొమ్మిదవ తరగతి, తృతీయ బహుమతి నూర్జిత గెలుపొందారని మండల విద్యాశాఖ అధికారి రాందాస్ తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మేధస్సును పెంచుకోవడంలో సైన్స్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో మేధస్సును పెంపొందించుకునేలా అభ్యసించాలని అన్నారు. ఆదర్శ పాఠశాలలో సైన్స్ విభాగంలో బోధిస్తున్న ఉపాధ్యాయులను, గెలుపొందిన



విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వాణి,జెడ్ పి ఎస్ ఎస్ ప్రధానోపాధ్యాయులు జలగం శ్రీను,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావ్,జీవన్ కుమార్, ఫిజికల్ సైన్స్ఉపాధ్యాయులురాంనర్సయ్య,జ్యోతి,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్సకు ఆర్థిక సహాయం



ఏటూరునాగారం. ఫిబ్రవరి 18. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండలం, చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన కబ్బాక రామన్న వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లి వస్తుండగా ప్రమాదవాషత్తు బండి మీద నుండి కింద పడి తలకు బలమైన గాయం తాకడం వల్ల మొదట స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం హనుమకొండలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తీసుకు వెళ్లడం జరిగింది. బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టిందని బ్రెయిన్ కు ఆపరేషన్ అవసరం ఉందని దీనికి చాలా డబ్బు ఖర్చు అవుతుందనీ అక్కడ వైద్యులు తెలిపారు. కబ్బాక రామన్నది చాలా బీద కుటుంబం. వారికి ముగ్గురు కూతుర్లు. వారు చిన్న పిల్లలు. ఒకటి, రెండు, మూడు తరగతులు చదువుతున్నారు. దయచేసి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయగలరని వారి కుటుంబ సభ్యులు వేడుకోగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు, యువ నేతాజీ ఫౌండేషన్ ప్రధాన సభ్యుడు, బ్లడ్ డోనర్ మరియు మోటివేటర్ గజ్జెల సుమన్, మిత్రుడు ఆగబోయిన శ్రీకాంత్ మరియు దాతల సహకారంతో డబ్బులు సేకరించి ఈరోజు హాస్పిటల్ కి వెళ్లి రామన్నను పరామర్శించి 16,500 రూపాయలు అతని భార్యకు అందజేయడం జరిగింది. మరి కొంతమంది దాతలు డైరెక్ట్ గా వారి అకౌంట్ కి డబ్బులు పంపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో చిదురాల హేమ సుందర్, రవీందర్ కొర్నిబెల్లి, దొడ్డి నవీన్, గుడిసేవ నాగసాయి, కందగట్ల రాజేందర్, బింగి సునీత, సదానందం కనుకుల, నరేష్ రంగోజు, రాందేవ్, స్వరూప, సతీష్ మునుకుంట్ల, దబ్బగట్ల వేణుగోపాల్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు , బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , ఊరటి రవికుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాజిక మరియు భాషా శాస్త్రాల ఆధ్వర్యంలో క్విజ్ పోటీల నిర్వహణ



ఏటూరునాగారం. ఫిబ్రవరి 18. మేజర్ న్యూస్ సూర్య: స్థానిక ఏటూరునాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాజిక మరియు భాషా శాస్త్రాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ' మహనీయుల జీవిత చరిత్రల' పై క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ క్విజ్ పోటీలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక ప్రారంభించి మాట్లాడుతూ ఇలాంటి క్విజ్ పోటీల లో పాల్గొని ప్రభుత్వం నిర్వహించే వివిధ పోటీ పరీక్షల పై పట్టు సాధించవచ్చని, అలాగే ఇలాంటి క్విజ్ పోటీలు విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచి వారు ముందుకు సాగవచ్చని పేర్కొన్నారు. పోటీల నిర్వహణ అనంతరం ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు విద్యార్థులను ఎంపిక చేసి వారిని ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి. హెచ్..వెంకటయ్య ( చరిత్ర), కనీస్ ఫాతిమా ( ఇంగ్లీషు), సంపత్ ( తెలుగు), రమేష్ ( పొలిటికల్ సైన్స్), భాస్కర్ ( ఆర్థిక శాస్త్రం ) మరియు శ్రీధర్, శ్రీకాంత్, జీవవేణి, శేఖర్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు



గీసుగొండ ఫిబ్రవరి18 మేజర్ న్యూస్(సూర్య)మండలంలోని కొనయమాకుల గ్రామంలో పురాతన పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి సర్పంచ్ వజ్ర రాజు శ్రీకారం చుట్టారు.గ్రామస్తులు ఇచ్చిన విరాళాలతో పాటు ఆలయ నిర్మాణానికి ఎంత అవసరం ఉన్న సొంతంగా గుడి నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆలయ నిర్మాణం కొరకు కమిటీని ఏర్పాటు చేసి విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.కుమ్మరి కుంట్ల రమేష్(విగ్రహ దాత),కందరి శంకర్ రావు,పోలీస్ గోపాల్,బూర్గుల శ్రీనివాస్ లు ఒక్కొక్కరు రూ.10016 ,పీసాల మల్లాజీ 5016,షాపురం గణేష్ 5016,గడ్డం అశోక్ 5016,విరాళాలు అందచేశారని,ఈనెల 20వ తేదీ నుండి ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టి మార్చి 15వ తేదీ లోపు పనులు పూర్తిచేసి 16వ తేదీన విగ్రహ ప్రతిష్ట చేయనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు.

# రంజాన్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని మసీదులు, ఈద్గాలు సామూహిక నమాజ్ ప్రదేశాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్, వైద్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులు మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. మసీదుల వద్ద పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, డస్ట్బిన్స్ ఏర్పాటు చేయాలని, ప్రార్థన సమయాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. రంజాన్ మాసంలో ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులు



నమాజ్ చేసుకునేందుకు కార్యాలయ సమయం ముగియడానికి గంట ముందుగా వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, ఆర్డిఓ హరికృష్ణ, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, పలు శాఖల అధికారులు,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# వివోఏ సమస్యను పరిష్కరించాలని వినతి

భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్: చిట్యాల మండల కేంద్రంలోని గాంధీ వివోఎ సమస్యను పరిష్కరించి గౌరవ వేతనం రాకుండా ఇబ్బంది పెడుతున్న సీసీపై చర్యలు తీసుకొవాలని ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జీ అంబాల చంద్రమౌళి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ లు డిఆర్డిఎ పీడి వినతి పత్రం అందజేశారు. చిట్యాల మండల కేంద్రానికి చెందిన గాంధీ వీవోఏ కి ఐదు నెలలుగా గౌరవ వేతనం రాక ఇబ్బందులు పడుతున్నదని తక్షణమే గౌరవ వేతనం ఇప్పించాలని, ఇబ్బంది పెడుతున్న సీసీపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. విచారణ జరిపి వివోఏ కు న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి, చిట్యాల మధుకర్, విఓ



అధ్యక్షురాలు పోచారపు లక్ష్మి, వివోఏ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొలువు తీరనున్న ములుగు మున్సిపాలిటీ పాలకవర్గం

### చైర్‌పర్సన్‌గా చంద్రకళ, వైస్ చైర్మన్‌గా

### ఆసియా షాహిన్ బాధ్యతలు స్వీకారం

### ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క హాజరు

ములుగు, ఫిబ్రవరి18, మేజర్ న్యూస్ సూర్య : నేడు కొలువు తీరనున్న ములుగు మున్సిపాలిటీ పాలకవర్గం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయి. ఇటీవల ఎన్నికైన కౌన్సిలర్లు నేడు ప్రమాణ స్వీకారం చేసి అధికారి కంగా బాధ్యతలు చేపట్టనుండగా, చైర్పర్సన్గా చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్గా ఆసియా షాహిన్ ఆధ్వర్యంలో కొత్త పాలకవర్గం పూర్తిస్థాయిలో కొలువు తీరనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలుపనున్నారు. మున్సిపల్ కార్యా లయంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం తొలి సాధారణ సమావేశం నిర్వహించి పట్టణాభివృద్ధి ప్రాధాన్య అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. కొత్త పాలకవర్గం బాధ్యతలు స్వీకరించడంతో పట్టణంలోని రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా మెరుగుదల, పారిశుధ్య పనుల బలోపేతం, వీధి దీపాల ఏర్పాటు, కాలనీల్లో




మౌలిక వసతుల విస్తరణ వంటి అంశాలు ప్రధాన ప్రాధాన్యంగా నిలవను న్నాయి. అలాగే పన్నుల వసూళ్లలో పారదర్శకత, పట్టణ సౌందర్యీకరణ, పార్కుల అభివృద్ధి, అంతర్గత రహదారుల మెరుగుదల, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలు వంటి అంశాలపై కొత్త బృందం ప్రత్యేక దృష్టి సారించనుంది. రాష్ట్ర మంత్రి సీతక్క సమక్షంలో బాధ్యతలు చేపట్టనున్న నూతన పాలకవర్గం ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా సమిష్టిగా కృషి చేస్తామని నాయకులు పేర్కొంటుండగా, ములుగు పట్టణ అభివృద్ధికి నూతన దశ ప్రారంభమవుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.



# విలువిద్యలో ఎస్.ఐ అనిల్‌కు మూడు స్వర్ణ పతకాలు

### జాతీయ స్థాయి క్రీడా పోటీలకు తెలంగాణ తరపున ఎంపిక

గీసుగొండ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య)రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో గీసుగొండ ఎస్.ఐ అనిల్ ప్రతిభ కనబరిచి విలువిద్యలో మూడు స్వర్ణ పతకాలు సాధించారు.బుధవారం జరిగిన పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఆయన, పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచారు.ఈ విజయంతో ఎస్.ఐ అనిల్ ఈ నెల చివర్లో జరగబోయే ఆల్ ఇండియా స్పోరట్స్ మీట్లో తెలంగాణ రాష్ట్ర తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకాలు సాధించడం ద్వారా జాతీయస్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ఆయన సిద్ధమవుతున్నారు.ఈ సందర్భంగా గీసుగొండ సీఐ విశ్వేశ్వర్తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్.ఐ అనిల్ను అభినందించారు.జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించి రాష్ట్రానికి, పోలీస్ శాఖకు మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.అలాగే ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,మామునూరు ఏసీపీ వెంకటేష్ కూడా ఎస్.ఐ అనిల్కు అభినందనలు తెలియజేశారు.క్రీడల్లోనూ,విధుల్లోనూ సమాన ప్రతిభ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు.పోలీస్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ క్రీడల్లోనూ రాణించడం ద్వారా యువతకు ఎస్.ఐ అనిల్ స్ఫూర్తిగా నిలుస్తున్నారని తన సహచరులు తెలిపారు.

## కమలాపురం క్రాస్ సమీపంలో రోడ్డు ప్రమాదం






భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా కమలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గణపురం మండలం కేంద్రానికి చెందిన రెబ్బ శ్రీకాంత్ వ్యక్తిగత పని నిమిత్తం వెళ్లి తిరిగి భూపాలపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా భూపాలపల్లి మండలం నర్సింగాపూర్ కు చెందిన గాదే మహేష్ భూపాలపల్లి నుండి నరసింగాపూర్ వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఈ క్రమంలో భూపాలపల్లి శివారు కమలాపూర్ క్రాస్ వద్ద ఎదురెదురుగా ఇరువురి వాహనాలు బలంగా ఢీకొనడంతో ఇద్దరి తలలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే భూపాలపల్లి ఎస్సై మచ్చ సాంబమూర్తి సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను భూపాలపల్లి జనరల్ ఆసుపత్రి కి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందడంతో గణపురం, నరసింగాపూర్ గ్రామాల్లో తీవ్ర విషాదం నెలకొంది. కుటుంబ సభ్యుల ఆర్తనాధాలతో ఆసుపత్రి ప్రాంగణం దద్దరిల్లింది. ఇరువురి కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు ఆస్పత్రి వద్ద కన్నీరు మున్నీరుగా విలపించారు.

## ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు

# పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్: పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరీక్షా సమయానికి ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 52 సెంటర్లలో మొదటి సంవత్సరం విద్యార్థులు 18,590 మంది పరీక్షలు రాయడం జరుగుతుందని, అదేవిధంగా20004 మంది విద్యార్థులు రెండవ సంవత్సరం పరీక్షలు రాయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకుగాను పరీక్షా కేంద్రాలలో శానిటేషన్,, త్రాగునీరు,తదితర సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రతి సెంటర్లో రెండు నుంచి మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి సెల్ ఫోన్లు అనుమతించబడవని, అంతేకాకుండా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా సాగేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పరీక్ష సమయానికి ముందు కస్టోడియన్ అధికారులు పోలీసు వారి సహకారంతో పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాలు పంపడం జరుగుతుందని అన్నారు. మార్చి 14 నుండి నిర్వహించే ఎస్ ఎస్ సి వార్షిక పరీక్షలకు జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు జరిగిందని, 12 079 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాలు మౌలిక వసతులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి

# సేవల అమలు, స్థితిగతులపై సమగ్ర నివేదిక అందజేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య: అంగన్ వాడి కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి సేవల అమలు స్థితిగతులపై సమగ్ర నివేదిక సమర్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ పనితీరుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి, జిల్లాలోని అన్ని సిడిపిఓ లు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలపై సూపర్వైజర్లు నిర్వహిస్తున్న సందర్శనలపై ప్రత్యేకంగా సమీక్ష చేపట్టారు. ప్రతి సూపర్వైజర్ తగిన విధంగా, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం అంగన్వాడీ కేంద్రాలను సందర్శిస్తూ, ప్రభుత్వం సూచించిన సూచికల్లో స్పష్టమైన పురోగతిని నమోదు చేయాలని ఆదేశించారు. కేవలం రికార్డుల పరిమితి కాకుండా, భౌతిక పరిశీలనతో పాటు సేవల నాణ్యత, పిల్లల హాజరు, పోషణ స్థాయి, ప్రీ-స్కూల్ కార్యకలాపాల అమలు వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. పనితీరులో నిర్లక్ష్యం, లక్ష్యాలు సాధించడంలో వెనుకబడిన కొంతమంది సూపర్వైజర్లపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వారి నుంచి తక్షణ వివరణ కోరారు.





భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు.అలాగే సిడిపిఓ లు తమ ప్రాజెక్టు పరిధిలోని కేంద్రాలకే పరిమితం కాకుండా, ఇతర ప్రాజెక్టుల పరిధిలోని ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి, సేవల అమలు స్థితిగతులపై సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ విధానం ద్వారా పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం, పనితీరులో పోటీ భావన పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.ప్రతి అంగన్వాడీ కేంద్రం జిల్లా అభివృద్ధి సూచికల ప్రతిబింబమని, సూపర్వైజర్లు మరియు సిడిపిఓలు తమ పర్యవేక్షణను మరింత కట్టుదిట్టంగా నిర్వహించి, తక్కువ పనితీరు కనబరుస్తున్న కేంద్రాలను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమిష్టి కృషితో వరంగల్ జిల్లాను మహిళా మరియు శిశు సంక్షేమ కార్యక్రమాలలో రాష్ట్ర స్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలపాలని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలు బాలల భవిష్యత్తుకు పునాది వంటివని, గర్భిణీ , బాలింతలకు అందించే పోషణ సేవలు సమయానుసారంగా, నాణ్యతతో అందించాల్సిన బాధ్యత అందరిదీ అని పేర్కొన్నారు. సమావేశంలో మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిడిపిఓలు అంగన్వాడి కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు



## రైతులు వేసిన పంటలను ప్రతి ఏఈఓ సందర్శించి

# పంటల వివరాలు నమోదు చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య: రైతులు వేసిన పంటలను ప్రతి ఏఈఓ లు సందర్శించి సర్వే నెంబర్ల వారిగా పంటల వివరాలు నమోదు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అనురాధ తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విడియో కాన్ఫరెన్స్ లో ఫార్మర్ రిజిస్టర్, క్రాప్ బుకింగ్, యూరియా నిల్వలు మరియు విక్రయాలు ,రైతు బీమా మొదలగు స్కీముల మీద సమీక్ష నిర్వహించారు. విడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాం టి తప్పులు లేకుండా రైతులు వేసిన పంటలను ప్రతి ఏ ఈ ఓ లు సందర్శించి సర్వే నంబర్ల వారీగా పంటల వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఏ ఈ ఓ లు వారి పరిధిలోని అన్ని గ్రామాలలో రైతుల రిజిస్టర్ కి సంబంధించిన పెండింగ్ రైతుల వివరాలు అన్ని సేకరించి ఐడి క్రియేట్ చేయాలని అన్నారు. యూరియా రైతుల కు అందే విధంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పిఎసిఎస్ లలో నిలువలు ఉండేలా చూడాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవసరమున్న మేరకే ఎరువులు, పురుగుమందులు వినియోగించేలా మరియు రైతులకు సేంద్రియ వ్యవసాయం పై శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సంబంధిత క్షేత్ర స్థాయి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

## కబడ్డీ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన

## పెంబర్తి సర్పంచ్ చిన్న బోయిన రేఖ-రాజు





జనగామ జిల్లా 'సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్): జనగామ మండలం పెంబర్తి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ చిన్నబోయిన రేఖ- రాజు తన స్వంత ఖర్చులతో కబడ్డీ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి అని అన్నారు. మన గ్రామం మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత మానసికంగా శారీరకంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట ఫిబ్రవరి18 మేజర్ న్యూస్ సూర్య: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. బుధవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆబర్ల కనకమ్మ – వెంకటయ్య ,





పుల్లా భాగ్య లక్ష్మి – సుధాకర్, మంద ఎల్లెంద్రా – భాస్కర్ ఇండ్లకు ముగ్గుపోసే కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే నాగరాజ్ భూమి పూజ నిర్వహించే నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టుకో లేని వారి కోసం ఒక కంపెనీ తో మాట్లాడను ఇండ్లు మంజూరైన ప్రతి ఒకరు ఇండ్లు కట్టుకొని సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లా డు తూ అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు..పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడ జరుగుతుందన్నారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ గా సిలివేరు శ్రీధర్ యాదవ్



వర్ధన్నపేట ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 11వ డివిజన్ కు చెందిన సిలివేరు శ్రీధర్ యాదవ్ ను టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ నియమించారు. ఈ సందర్భంగా శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ తనను నియమించిన మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ అలాగే నా నియామకానికి సహకరించిన పట్టణ అధ్యక్షులు గోధుమల మధు సూదన్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఏలెందర్ రెడ్డి , తాజా మున్సిపల్ కౌన్సిలర్స్ సిలివేరు కుమారస్వామి యాదవ్ , గుజ్జ వీరన్న , తిరుపతి సురేష్ , చిలువేరు రామ రాజశేఖర్ ,తుమ్మల అరుణ శ్రీధర్ ,బానోత్ జ్యోతి నవీన్ , మండల అధ్యక్షులు తూల్లా కుమారస్వామి , మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి , మాజీ మార్కెట్ చైర్మన్ లు గుజ్జ గోపాల్ రావు , గుజ్జ సంపత్ రెడ్డి , మాజీ కౌన్సిలర్స్ పూజారి సుజాత రఘు ,తోటకూరి రాజమణి ,తుమ్మల రవీందర్ గారికి, మాజీ కోఅప్షన్ సభ్యులు శ్రీ. అజీమ్ ,మాజీ వార్డు మెంబర్ ఆత్మకూరి వెంకటేశ్వర్లు ,మాజీ ప్రజా ప్రతినిధులు మరియు పట్టణ సీనియర్ నాయకులకు ధన్యవాదములు తెలిపారు.



## మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన సింగపురం ఇమ్మానియేల్ రాజ్

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్ (సూర్య):స్టేషన్ ఘనపూర్ లో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి చైర్మన్ గా ఎన్నికైన తాటికొండ వినయ్ కుమార్ (సన్నీ)ని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరా తనయుడు యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ వారి కార్యాలయంలో బుధవారం శాలువాతో సన్మా నిం చి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురంనాగయ్య, జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్, జీడికోర్నెల్, జిల్లా కన్వీనర్ మర్రి దుర్గాప్రసాద్,మాజీ ఉప సర్పంచ్ సింగపురం వెంకటయ్య,సీనియర్ నాయకుడు మేకల నరేందర్,సీనియర్ నాయకురాలు నారగోని పద్మ ,నాయకుడు డేవిడ్ బాబు, చిల్పూర్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ చాగంటి మణి, చిల్పూర్ మండల మాజీ అధ్యక్షుడు ధారమహేందర్ సింగపురం బాలస్వామి, సింగపురం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్న చల్లా రమ్య రఘురెడ్డి

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి లోని 5 వార్డు కౌన్సిలర్ చల్లా రమ్య రఘు రెడ్డి వారి బృందం కేసీఆర్ ను అయన ఫామ్ హౌజులో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న దృఢ సంకల్పం, ప్రజల పట్ల ఉన్న అంకితభావం గురించి ప్రశంసిస్తూ ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.ఆమహానేత నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ చల్లా చందర్ రెడ్డి, అనిల్ రెడ్డి,రఘురెడ్డి, అయిత ఉపేందర్, గండసిరి ఉపేందర్,తోటమనీష్ , పిట్టల ప్రశాంత్, పసునూరి సందీప్ కుమార్ , రాకేష్,జంగిటి సంజయ్,గుగులోత్ భాను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ కు విద్యార్థినిలు ఎంపిక




మహాదేవపూర్ ఫిబ్రవరి 18. మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ బాలుర పాఠశాలలో జిల్లా ఫిజికల్ సైన్స్ పోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఫిజికల్ టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహాదేవపూర్ బాలుర పాఠశాల 9వ తరగతి చదువుతున్న సల్వాల సంకీర్తన ప్రథమ స్థానంలో నిలువగా వి అనుజ్ఞ, సూరారం జిల్లా పరిషత్ పాఠశాల చెందిన ఉల్లాసన కేజీబీవీ చెందిన స్నేహిత ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరంఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో విజేతనకు బహుమతులు అందజేశారు. ఈనెల 25 జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయిలో జరిగే ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో వీరు పాల్గొంటారని స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వెలికి తీయడంలో టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ ఫిజికల్ సైన్స్ ఫోరం మండల కన్వీనర్ రాజు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు దేవేందర్ రెడ్డి , మధుకర్ రెడ్డి బజన్ నాయక్ కేజీబీవీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

### చైర్ పర్సన్, కౌన్సిలర్లను సన్మానించిన లక్ష్మీనగర్ కాలనీ ప్రజలు

ములుగు, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య : నూతనంగా ఏర్పాటైన ములుగు మున్సిపాలిటీకి తొలి చైర్ పర్సన్ తో పాటు 20వార్డుల్లో అభివృద్ధికి పట్టంకట్టి ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ ముందుకు సాగాలని లక్ష్మీనగర్ కాలనీ అధ్యక్షుడు సాధు రాజు కోరారు. కొత్తగా ఎన్నికైన మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ భిక్షపతి, 4వ వార్డు కౌన్సిలర్ గుంటోజు పావని నిరంజన్ లను కాలనీ వాసులు బుధవారం శాలువాతో సన్మానించారు. కాలనీల అభివృద్ధికి కృషి చేయాలని, స్థానిక సమస్యలపై ప్రజలతో మమేకమై సుందరీకరణ చేపట్టాలన్నారు. ప్రజా ప్రభుత్వం మార్కు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జనగాం బాబురావు, మంకిడి రవి, నూనె అశోక్, పోరిక రాము, పులి ప్రకాష్, సాద వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కాలువలు ఇలా చివరి వరకు పంటలకు నీరు పారేది ఎలా

### ఎండిపోతున్న మొక్కజొన్న పంటలు
### భూగర్భ జలాలు అడుగంటడంతో నీరు పంటలకు లభించక రైతుల ఇబ్బందులు

నడి కూడ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలానికి జీవనాధారమైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వ్యవసాయ పంటలకు సాగునీరు లభిస్తుంది. రైతులకు సాగునీరు అందించే కాలువలు మరమ్మతులు చేపట్టకపోవడంతో కాలువలలో పిచ్చి మొక్కలు పెరిగి గడ్డి చెత్త చెదారం పేరుకపోయి చివరి పొలాల వరకు సాగునీరు వెళ్లడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. వరుస నష్టాల మూలంగా గత కలిపి ఖరీఫ్ సీజన్లో పత్తి పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయి యాసంగి పండగ మొక్కజొన్నలు భారీగా పంట వేసుకున్నారు. రైతులు వేసుకున్న మొక్కజొన్న వరి పంట





భూగర్భ జలాలు అడుగట్టడంతో వ్యవసాయ బావులలో నీరు లభించాక ఎండిపోయే పరిస్థితి కనిపిస్తుంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయమైన శ్రీరాం సాగర్ ప్రాజెక్టు కాలువల ద్వారా వచ్చే జీతం అయినా పంటలకు పాలించుకోవాలని ఆశపడ్డ రైతులకు నిరాశ మిగులుతుంది. ఎక్కడ మొక్కజొన్న సాగు చేసేందుకు 15,000 నుండి 20వేల వరకు ఖర్చు కావడం మొక్కజొన్న కాపు దశలో ఉన్న సమయంలో సాగునీరు అధికంగా అవసరం ఉంటుంది. రైతులకు ఈ సీజన్లో సైతం కష్టాలు తప్పడం లేదు. ఒకవైపు యూరియా లభించక ఇబ్బందులకు గురవడం మరోవైపు సాగు చేస్తున్న పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు సైతం శ్రీరాంసాగర్ కాలువల మరమ్మతు చేపట్టకపోవడం టిబిఎం 31 కాలువల ద్వారా నడికుడ మండలంలోని రైతులకు సాగునీరు లభించకపోవడం తెలిసిందే. ఇప్పటికైనా డిబిఎం 31 నీరు పారే కాలువ మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని పలువురు రైతులు రైతు సంఘాల నేతలు కోరుతున్నారు



## లారీ ఢీకొని వ్యక్తి మృతి

నల్లబెల్లి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని శనిగరం 365 నేషనల్ హైవే పై లారీ ఢీ కొట్టిన ప్రమాదంలోవ్యక్తి మృతి చెందాడు. శనిగరం గ్రామానికి చెందిన బసవరాజుల కుమారస్వామి(50) అనే వ్యక్తి బుధవారం ఉదయం రోడ్డు దాటుతున్న క్రమంలో భూపాల్ పల్లి నుండి వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కుమారస్వామి స్పాట్లోనే మృతి చెందాడు. ఈ సంఘటన శనిగరం గ్రామంలో విషాదం నెలకొంది.



# హిందూ వ్యతిరేక విధానాలు ఆవలంబిస్తున్న కాంగ్రెస్ కు సమాధి కట్టే రోజులు దగ్గర పడ్డాయి

### దేవాదాయ శాఖ మంత్రి ఇలాకలోనే దేవాలయాల కూల్చివేత
### కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందూ దేవాలయాల కూల్చివేతలు పెరగడం సిగ్గుచేటు
### వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్
### ఆందోళనకు దిగిన హిందూ సంఘాలకు మద్దతు తెలిపిన బిజెపి నాయకులు





వరంగల్ టౌన్ , ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య: హిందూ దేవాలయల శాఖ మంత్రిగా ఉన్న కొండా సురేఖ నియోజకవర్గంలో హిందూ దేవాలయాలను కూల్చండి అంటూ ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం సిగ్గుచేటని వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. చరిత్ర ఉన్న మహంకాళి త్రిశక్తి పీఠం కూల్చివేతకు ఫోటోలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఆలయాన్ని సందర్శించి ప్రభుత్వ తీరిన ఖండించారు.ప్రభుత్వ అధికారులు హిందూ దేవాలయాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని తెలిపారు. మైనార్టీ ఓట్లకోసం మెజారిటీ ప్రజలైన హిందువుల మనోభావాలతో కాంగ్రెస్ చేలగాటం ఆడుతుందన్నారు. వరంగల్ లో వరుసగా కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాలను కూల్చి వేస్తుందన్నారు.మొన్న పైడిపల్లి మైసమ్మ గుడి, నేడు శ్రీ త్రిశక్తి పీఠం ఈ మహంకాళి గుడి కూల్చివేతఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసుల అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు



# లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు



## భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





భూపాలపల్లి, సూర్యప్రతినిధి (రేగొండ),ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమాల కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు సూచించారు.బుధవారం రేగొండ మండలం కొడవ టంచలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్‌తో కలిసి పలు శాఖల అధి కారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ నెల 18 నుంచి పునఃప్రతిష్ఠ 26 నుంచి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,ఈ నెల 18 నుంచి 21 వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 5 వరకు జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయని వెల్లడించారు. భారీగా భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.ఈ నెల 21న త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి, శాసనసభ స్పీకర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితర వీఐపీలు స్వామివారి దర్శనార్థం కొడవటంచకు రానున్నట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సుమారు రూ.12 కోట్ల వ్యయంతో ఆలయ పునర్నిర్మాణం చేపట్టినందున భక్తులకు త్రాగునీరు, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు జాతర సందర్భంగా తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేయాలని, చుట్టుపక్కల జిల్లాల నుంచి ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని సూచించారు. ఆలయ ఆవరణలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.రహదారుల శుభ్రత, పార్కింగ్ సదుపాయాలు కొడవటంచకు వచ్చే ప్రధాన రహదారుల ఇరువైపుల పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు తొలగించాలని సూచించారు. వీఐపీలు ఇతర ప్రైవేట్ వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతిరోజూ అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలుజాతర రోజుల్లో ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అధికారులు అంకితభావంతో పనిచేయాలి కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, విగ్రహ పునఃప్రతిష్ఠ జాతర బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం కీలకమని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

### బ్రహ్మోత్సవాలకు పటిష్ఠ బందోబస్తు

ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ, జాతర పునఃప్రతిష్ఠ కార్యక్రమాలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీఐపీల కోసం ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయనున్నట్లు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖ తరపున అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అనంతరం మేళతాళాలతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ పునర్నిర్మించిన ఆలయం వద్ద గుమ్మడికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ సత్య శారద

## ఫిబ్రవరి 25 నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం

వరంగల్, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వ హణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో 26 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం జనరల్ 5210, ఒకేషనల్ 793 తో కలిపి మొత్తం 6003 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5356, ఒకేషనల్ 807 మంది తో కలిపి మొత్తం 6163 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా పరీక్షల కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్, 26 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 26 మంది డిపార్ట్ మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. 26 పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది, బందోబస్తుకు సైతం ఏర్పాట్లు, వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి మరియు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు, ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సవేశంలో జిల్లా రెవెన్యూ అధికారు విజయ లక్ష్మి , జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి శ్రీధర్ సుమన్, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# గ్రామ అభివృద్దే ధ్యేయం

## సమస్యలపై ప్రత్యేక దృష్టి సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్

మహాదేవపూర్ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ గ్రామ అభివృద్దే ధ్యేయం మని మహాదేవపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్



హసీనా అక్బర్ ఖాన్ అన్నారు. గ్రామంలోని పలు వార్డులల్లో నెలకొన్న సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయా వార్డులలో సందర్శించి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ కాలనీలో నెలకొన్న నీటి సమస్యను ఆమె పరిశీలించి వారి నీటి ఇబ్బందులను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టారు. దీంతో కాలనీవాసులు సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ కు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. కాపు వాడలో సైడ్ డ్రైనేజి లల్లో మట్టితో నిండిపోవడం వల్ల మురికి నీరు నిలువ ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించిన ఆమె జెసిబి సహాయంతో సైడ్ డ్రైనేజీలో పేరుక పోయిన చెత్తను తొలగించి శుభ్రం చేయించారు. గ్రామంలోని వాడలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూస్తానని గ్రామ ప్రజలు ఆరోగ్యకరంగా ఉండాలని అన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి మౌలిక సదుపాయాలు అందడానికి తాను కృషి చేస్తున్నానని ఆమె తెలిపారు. మహాదేవపూర్



గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిరుపాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆమె అన్నారు.





## విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి

### ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు

వాజేడు ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య :విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని పెంచుకోవాలని వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు విద్యార్థుల ఉద్దేశిస్తూ మాట్లాడారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని



ఎనిమిది తొమ్మిది తరగతులు చదివే విద్యార్థులందరికీ ఆన్లైన్లో భౌతిక శాస్త్ర విభాగంలో టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం జి ఓ హాజరై ఆన్లైన్ పరీక్షలో పాటించాల్సిన నియమాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో 23 న జరిగే టాలెంట్ టెస్ట్ లో వాజేడు మండలం పేరు నిలబెట్టా లని అన్నారు శాస్త్రీయ దృక్పథంతో ముందుకెళ్లాలి ;హెచ్ఎం సోయం ఆనందరావుపాఠశాల విద్యా ర్థులు విద్యార్థి దశలోనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ముందుకెళ్లాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు సూచించారు. భవిష్యత్తు అంతా సైన్స్ పైనే ఆధారపడి ఉందని నూతన ఆవిష్కరణలు సృష్టించి మానవ జీవితాలను సౌకర్యవంతం చేయాలని అన్నారు. టాలెంట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు చిగురు మహేష్, జ్యోతి , లోకేష్ లను మండల విద్యాశాఖ అధికారి అభినందించారు కార్యక్ర మంలో జడ్.పి.హెచ్. ఎస్ వాజేడు నాగారం కేజీబీవీ వాజేడు,ఆశ్రమ పాఠశాల పేరూరు, పెద్ద గొల్లగూడెం ,జడ్.పి.హెచ్.ఎస్ ధర్మవరం పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖోఖో లో కొడిశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



తాడ్వాయి ఫిబ్రవరి 18మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొడిశాల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఖో ఖో క్రీడలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటివల సీఎం కప్ ములుగు జిల్లా స్థాయి క్రీడలు ఈనెల 9నుండి 10 వరకు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల జాకారం లో నిర్వహించడం జరిగిందని,ఇందులో భాగంగా బాలుర విభాగం ఖో ఖో లో కోడిశాల పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచి ఈనెల 20 నుండి 23 వరకు నల్గొండలో జరిగే రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారని తెలిపారు.రాష్ట్ర స్థాయికీ ఎంపికైన.పద్దం ప్రమోద్, గుమ్మడి గణేష్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు,తోలేం. దేవదాస్, ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యా ర్థు లను ఘనంగా సన్మానించి, సీఎం కప్ ప్రశంస పత్రాన్ని అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజ్మీరా రవీందర్, ఆలం జగపతి రావు,వాగవత్. దేవులా,మొగిలిపల్లి లక్ష్మయ్య, రాళ్లపల్లి వెంకటేశ్వర్లు,అలెం అశోక్, చేల. కృష్ణయ్య,సోలం సాంబయ్య,జీగట. భాస్కర్ , ఆ పాఠశాల డిప్యూటీ వార్డెన్ చంద కోటేశ్వరరావు, ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్. యాలం ఆదినారాయణ తదితరులు పాల్గొని ఆ విద్యార్థులను అభినందించారు ప్రస్తుతం జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో సైతం విశేష ప్రతిభ కనబరిచి గెలుపొందాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి షాట్ పుట్ లో తృతీయ స్థానం

### విద్యార్థిని అభినందించిన పాఠశాల అధ్యాపక బృందం




చిట్యాల, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్: మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కౌటం అభిలాష్ రాష్ట్ర స్థాయి ప్రత్యేక అవసరాల షాట్పుట్ విభాగంలో తృతీయ బహుమతి సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ తెలిపారు. అభిలాష్ ఇటీవల హైదరాబాద్ దోమలగూడ లోని ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ గ్రౌండ్లో నిర్వహించిన ప్రత్యేక అవసరాలు గల పిల్లల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో షాట్పుట్ విభాగంలో తన ప్రతిభతో తృతీయ బహుమతి సాధించాడు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి బహుమతి సాధించిన విద్యార్థిని సర్పంచ్ ఎలగొండ సంధ్య తిరుపతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ కోరుకొప్పుల కావ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి కృష్ణ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం శ్రీలత, ఉపాధ్యాయులు రాధిక, రాణి, మమత, ఉమ, రూప, రూపశ్రీ, రంజిత్ కుమార్, రఫీ, రవీందర్, శ్రీనివాస్, యోగి, రామకృష్ణ, సునీత, అనిల్, శ్రీనివాస్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం,ఫిబ్రవరి 18(మేజర్ న్యూస్ సూర్య ): మంత్రి సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు యువనేత కుంజా సూర్య సూచనల మేరకు కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునార్కని బిక్షపతి తండ్రి (సునార్కని బత్కయ్య) ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం రోజున పెద్ద కర్మ ఉండగా బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు మరియు బుట్టాయిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి పెద్దకర్మకు 50 కేజీల బియ్యం ఇచ్చి కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ వార్డు మెంబెర్స్ సునార్కని ఆనందరావు, జాడి సమ్మయ్య, మరియు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి ఇంటర్నల్ మారక్స్ వెరిఫికేషన్‌కు 22 బృందాలు

### ఫిబ్రవరి 19 నుండి 21 వరకు 102 పాఠశాలల్లో తనిఖీలు

ములుగు, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లాలో పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మారక్స్ వెరిఫికేషన్కు 22 బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ బృందాల ద్వారా ఇంటర్నల్ మారక్స్ వెరిఫికేషన్కు 22 బృందాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో, ప్రతి బృందానికి ఒక జిహెచ్ఎం లీడర్గా, ఒక లాంగ్వేజ్ టీచర్, ఒక నాన్ లాంగ్వేజ్ టీచర్ సభ్యులుగా ఉంటారు. ఫిబ్రవరి 19 నుండి 21 వరకు జిల్లాలోని 9 మండలాల్లో గల 102 పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులు కచ్చితంగా వేశారా లేదా అనేది సరిచూసి తనిఖీలు నిర్వహించనున్నారు. వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 80 మార్కులకు పరీక్ష రాస్తే మిగిలిన 20 మార్కులు ఇంటర్నల్గా ఉండటంతో, ప్రాజెక్టు వర్క్, ల్యాబ్ యాక్టివిటీలు, ఎఫ్ఏ-1,2,3,4 పరీక్షలలో వచ్చిన ప్రగతి ఆధారంగా మార్కులు నమోదు చేశారా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ప్రతిభ ఆధారంగా ఖచ్చితమైన మార్కులు ఆన్లైన్లో అప్లోడ్ చేసేలా పాఠశాలలకు సూచనలు ఇవ్వనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.సిద్ధార్థ రెడ్డి, ఏసీజీ ఈ.కే.

# ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



### ఎంపేడు - జమ్మికుంట బస్సు పునః ప్రారంభం

### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

టేకుమట్ల ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు సర్వీసులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం టేకుమట్ల మండలంలోని ఎంపేడు గ్రామంలో టీ జి ఎస్ ఆర్ టి సి హుజురాబాద్ డిపోకు చెందిన బస్సును భూపాలపల్లి శాసనసభ్యులు రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా జమ్మికుంట ఏంపేడు బస్సు సర్వీసు నిలిచిపోవడం జరిగిందని, అట్టి బస్ సర్వీసును పునరుద్ధరించడం జరిగిందని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా రవాణా సౌకర్యం మెరుగు పరచడం జరిగిందని, ప్రజలకు రవాణా సౌలభ్యం కోసం బస్సు సౌకర్యం కల్పించడం కల్పించడం జరిగిందని, ప్రజల అవసరాలను అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు . ప్రజలకు కావలసిన అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని



ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, స్థానిక సర్పంచ్ ఈసంపల్లి హారిక, హుజురాబాద్ డిపో మేనేజర్, వెల్లంపల్లి సర్పంచ్ కూర వెంకట రాజి రెడ్డి, బూర్నపల్లి సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ ,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో కాంగ్రెస్‌లో డబుల్ స్టాండర్డ్?

# ఉద్యమకారులపై కుట్ర రాజకీయాలా?

### కాంగ్రెస్ పార్టీలో శిక్షలు తప్పు చేసినవాళ్లకు కాదా?

### ప్రశ్నించే వాళ్లకేనా?

### మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు

మల్లంపల్లి ఫిబ్రవరి 18(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి ఉద్యమకారులు, సీనియర్ నాయకుల సస్పెన్షన్ పై మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు స్పందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2018 స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిని మరో పార్టీకి మంత్రి సీతక్క అనుచరులు అమ్ముకొని సొమ్ము చేసుకోవడం తో మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న మల్లంపల్లి కి కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థి లేకుండా పోయాడన్నారు.ఆ సమయంలో మల్లంపల్లి మండల సాధన సమితి ఉద్యమంలో లో కీలకంగా వ్యవహారిస్తున్న గోల్కొండ రాజు, కానుగంటి సతీష్ ల మిత్ర బృందాన్ని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవాలని ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలుచున్న కానుగంటి సతీష్ ను కాంగ్రెస్ వ్యక్తిగా నిలబడాలని స్వయంగా ఎమ్మెల్యే సీతక్క స్థానిక శివమ్ గార్డెన్ వేదికగా ఆహ్వానించినప్పటికి మల్లంపల్లి మండలం గా ఏర్పడ్డాకే పార్టీకి వస్తామనే అంశాన్ని సాధన సమితి నాయకులు సీతక్క కు గుర్తుచేశారు. మేజర్ గ్రామపంచాయతీకి కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ లేకుండా అమ్మకాలు జరిపిన తన సొంత అనుచరులపై ఆ సందర్భంలో చర్యలు తీసుకోలేని మంత్రి సీతక్క ములుగు జిల్లా దివంగత నేత నల్లెల్ల కుమారస్వామి కుటుంబానికి అన్యాయం జరిగిందని భావించి తమ పదవులకు రాజీనామా చేసిన సీనియర్ నాయకులు గోల్కొండ రవి లాంటి వారి పై మాత్రం సస్పెండ్ చేసాం అంటూ ప్రకటనలు ఇస్తుండటం విడ్డూరం అంటున్నారు.జిల్లా వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్



పార్టీలో శిక్షలు తప్పు చేసినవాళ్లకు కాదా? ప్రశ్నించే వాళ్లకేనా? అన్న ప్రశ్న లేవనేత్తుతున్నారు. దళారుల కు, ధనిక ఆదాయ వర్గాలకే సీతక్క రక్షణ కవచమా?మల్లంపల్లి మండలంలో సీతక్కకు అనుచరులుగా చాలామణి అవుతున్న వారిపై ఎన్ని ఆరోపణలు వచ్చినా,ఎన్ని ఫిర్యాదులు వినిపించినా,పార్టీ స్థాయిలో ఎందుకు చర్యలు ఉండవు అన్న అభిప్రాయం వెలిబుచుతున్నారు .స్థానిక నేతలు బహిరంగంగానే చెబుతున్నారన్నారు.ములుగు జిల్లా సాధన కోసం,మల్లంపల్లి మండలం ఏర్పాటు కోసం,ఏళ్ల తరబడి ఉద్యమాలు చేసిన జిల్లా మండల సాధన సమితి ఉద్యమకారుల పాత్రను ఎవరూ విస్మరించలేరన్నారు. అయితే ఇప్పుడు ఆ ఉద్యమాల నుంచి వచ్చిన నాయకులను సీతక్క తన సొంత రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకొని తర్వాత వారిని పక్కన పెట్టి ఒత్తిళ్లకు గురి చేసే కుట్ర రాజకీయాలను చూసి కాంగ్రెస్ నాయకులు కలవరపడుతున్నారు. అంతేకాకుండా మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు లాంటి ప్రజా ఉద్యమకారుల పట్ల అంతర్గతంగా రాజకీయ ఒత్తిళ్లు, అవమానాలు, అడ్డంకులు పెరుగుతున్నాయన్న చర్చ నడుస్తోంది.అమ్మకపు రాజకీయాలు చేసినట్టు ఆరోపణలు ఉన్నవాళ్లపై చర్యలు లేవు, పార్టీ కోసం పనిచేసిన సీనియర్లపై మాత్రం సస్పెన్షన్ హెచ్చరికలు చేయడం అనేది ప్రజల్లోనే కాదు పార్టీ శ్రేణుల్లోనూ తీవ్ర అసంతృప్తిని పెంచుతోంది.



## కేర్ టేకర్ కం వార్డెన్ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి18,మేజర్ న్యూస్ (సూర్య):స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ కు అనుబంధంగా ఉన్న గరల్స్ హాస్టల్ లో కేర్ టేకర్ కం వార్డెన్ ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి కలిగిన మహిళలు ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. దరఖాస్తు చేసుకొను వారు ఏదైనా సబ్జెక్టుల్లోడిగ్రీ,బీఈడీ అర్హత కలిగి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 20 లోపు మోడల్ స్కూల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం ఎ.సిద్ధార్థ్ రెడ్డి



ములుగు, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య : ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎ.సిద్ధార్థ్ రెడ్డి కోరారు. బుధవారం ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈడీసీ ఆధ్వర్యం లో ప్రధానమంత్రి ముద్ర యోజన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం సిద్ధార్థ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి ముద్రయోజన పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, చిన్నతరహా వ్యాపారాలను ప్రోత్సహించడానికి ఈ పథకం ద్వారా ఎలాంటి గ్యారెంటీ పత్రాలు లేకుండానే కనిష్టంగా రూ.50వేల నుంచి గరిష్ఠంగా రూ.20లక్షల వరకు రుణ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు జిల్లా పరిశ్రమల కార్యాలయంలో సంప్రదించవచ్చని, దీనికోసం అభ్యర్థుల ధృవీకరణ పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని, అవకాశాలను స్థానిక నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశ్వర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ జయప్రకాష్, డిస్టిక్ కోఆర్డినేటర్ వెంకన్న, ఈడీసీ మేనేజర్ విక్రమ్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ రామేందర్, రాధిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్ష



చిట్యాల, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్: మండల స్థాయి భౌతిక రసాయన శాస్త్ర పోటీ పరీక్షను బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల ఇన్చార్జ్ సుమన్, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బొమ్మ రాజమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజమౌళి మాట్లాడుతూ సైన్స్ దినోత్సవ సందర్భంగా భూపాలపల్లి జిల్లాలోని భౌతిక రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహించినట్లు ఆయన చెప్పారు. దేశం అభివృద్ధి సైన్స్ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు సైన్స్ పై ఆసక్తిని పెంపొందించుకోవాలని కోరారు. సైన్స్ పోటీ పరీక్షలలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థి దానబోయిన సిద్ధు ప్రథమ స్థానం, నైన్ పాక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి వర్షిత్ ద్వితీయ, చల్లగరిగ ఉన్నత పాఠశాల విద్యార్థి సంతోష్, తృతీయ స్థానం పొందారు. వారికి బహుమతులను ప్రధానోపాధ్యాయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ లక్ష్మి, కల్పన, పల్లవి, సిరివెన్నెల, శంకర్, శరత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన

నెక్కొండ, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): మార్చిలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పాఠశాల స్థాయిలో కేటాయించిన ఇంటర్నల్ మార్కుల పరిశీలన కార్యక్రమం మొదలైంది. ఒక్కో సబ్జెక్టులో 20 మార్కులకుగాను విద్యార్థులు పొందిన మార్కులను పరిశీలించేందుకు విషయ నిపుణుల బృందం ఉన్నత పాఠశాలలను బుధవారం సందర్శించింది. పెద్దకొరుపోలు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు





కర్ర వెంకటేశ్వర్ రెడ్డి, విషయ నిపుణులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, కె .శ్రీధర్ తో కూడిన బృందం మండలంలోని రెడ్లవాడ జెడ్పి ఉన్నత పాఠశాల, రెడ్లవాడ ఆర్డిఎఫ్ పాఠశాలల్లో ఇంటర్నల్ లాల్ మార్కులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్లవాడ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి సురేష్ , ఆర్ డి ఎఫ్ హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు చేరాలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బెగుళూరు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి

### డిఎం ను కలిసిన సర్పంచ్. ఆకుల రాజయ్య



మహాదేవపూర్ ఫిబ్రవరి 18.మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగుళూరు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య భూపాల పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందును కలిసి వినతి పత్రం సమర్పించారు. రోడ్డు రవాణా సౌకర్యం ఉన్న తమ గ్రామానికి బస్సు రాకపోవడం పట్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని డి ఎం కు సర్పంచ్ రాజయ్య వివరించారు. ఈ మేరకు డిపో మేనేజర్ ఇందు స్పందిస్తూ బెగుళూరు గ్రామానికి రోడ్డు సౌకర్య వివరాలు తెలుసుకొని బెగుళూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలు అందిస్తామని ఆమె హామీ ఇచ్చారని సర్పంచ్ ఆకుల రాజయ్య తెలిపారు. భూపాల్ పల్లి డిపో మేనేజర్ ఇందు ను కలిసిన వారిలో ఉప సర్పంచ్ చల్లూరి సదానంద చారి. కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ తదితరులు ఉన్నారు.

# పది లీటర్ల గుడుంబా పట్టివేత

మహాదేవపూర్ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన కవ్వాల వెంకన్న అనే వ్యక్తి నుంచి పది లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కే పవన్ కుమార్ తెలిపారు. విశ్వనీయ సమాచారం మేరకు గుడుంబా విక్రయిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు తనిఖీ చేయగా ఆయన వద్ద పది లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్లు తెలిపాడు. ఈ నేపథ్యంలో అతని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రతిభ పరీక్షలో విద్యార్థులు పోటీతత్వం ఉండాలి

### మండల విద్యాశాఖ అధికారి దేవా నాయక్

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: ప్రతిభ పరీక్షలో విద్యార్థులు పోటీతత్వం ఉండాలి అని మండల విద్యాశాఖ అధికారి దేవా నాయక్ అన్నారు. ఫిజికల్ సైన్స్ మండలస్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ, ద్వితీయ స్థానాలలో గొర్లవీడు విద్యార్థులు వరుణ్ తేజ, గీతిక కైవసం చేసుకోవడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి దేవా నాయక్ తెలిపారు. ఫీజికల్ సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ప్రతిభ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవా నాయక్ మాట్లాడుతూ





విద్యార్థులలో పోటీ తత్వం శాస్త్రీయమైన ఆలోచనలు పెంపొంది భవిష్యత్ కాలంలో శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే అవకాశం ఇలాంటి ప్రతిభా పరీక్షల వల్ల ఏర్పడుతుందని కాబట్టి ప్రతి విషయనిపుణులు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిఈబీ సెక్రెటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందజేయబడుతుందని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఉపయోగించుకుంటూ విద్యాభివృద్ధి ద్వారానే సమాజాభివృద్ధి జరుగుతుంది కాబట్టి తల్లిదండ్రులు విద్యార్థులను ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు, ఈ కార్యక్రమములో మండల ఇంచార్జి ఈశ్వరి, శ్రీనివాస్ , ఉపాధ్యాయులు సుభాకర్ రెడ్డి, కవిత, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆర్థికంగా ప్రోత్సహించడమే

# నాబార్డు ధ్యేయం

### తెలంగాణ రీజినల్ జనరల్ మేనేజర్ వేణుగోపాల్

మహా ముత్తారం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: గిరిజన ప్రాంతంలో రైతులను ఆర్థికంగా ప్రోత్సహించడమే నాబార్డు సంస్థ యొక్క ధ్యేయమని తెలంగాణ రీజినల్ నాబార్డ్ జనరల్ మేనేజర్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం మహా ముత్తారం మండలం బోర్ల గూడెం లో మేడారం గిరిజన రైతు ఉత్పత్తిదారుల కంపెనీ డైరెక్టర్ల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సంస్థలో రైతులు ఆర్థికంగా పెట్టుబడి పెట్టి లాభం పొందాలని పిలుపునిచ్చారు. రైతులను ఆర్థికంగా నష్టపోకుండా ఈ సంస్థ ద్వారా బోర్లగూడెంలో ఫెర్టిలైజర్ షాపు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, వరి కోత మిషన్, డ్రోన్ సౌకర్యం, వ్యక్తిగత రుణాలు, మామిడి మొక్కల పెంపకాలు, రైతులకు పనిముట్ల సౌకర్యం, చేపల ఉత్పత్తి కేంద్రం, కూరగాయల పండించుటకు రైతులకు ఆర్థిక సహాయం, పెట్రోల్ పంపులను ఏర్పాటు చేయనున్నట్లు వేణుగోపాల్ వివరించారు. మేడారం గిరిజన ఎఫ్ పి ఓ దత్తత గ్రామాలలో రైతులకు 15 బోర్వెల్ వేసినట్టు లింకు పైపులు ఉచితంగా పంపిణీ చేసినట్లు, మందు బస్తాలు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంస్థ ద్వారా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, నాబార్డ్ జనరల్ మేనేజర్ హామీ ఇచ్చారు. తెలంగాణ గ్రామీణ



బ్యాంక్ మేనేజర్ మధు, షార్ప్ సీఈఓ నరసింహా చారి, ప్రోగ్రాం మేనేజర్ చారి ప్రాజెక్టు మేనేజర్ వీరన్న చారితో సీఈవో పోడం దామోదర్, షార్ప్ ఉద్యోగి మానేటి శేఖర్ పాటు డైరెక్టర్లు తోలం శ్రీనివాస్, కాక రాజేందర్, బంధం రజిత, మేకల ప్రకాష్, ముక్లోత్ కవిత, ముక్లోత్ రాజన్న, దాస్యపు లక్ష్మీనారాయణ, చీపురు పద్మ, ఎర్నేని నర్సయ్య పాల్గొన్నారు. అనంతరం డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు.

## నూతన ఎస్ఐ ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తాడ్వాయి ఫిబ్రవరి 18మేజర్ న్యూస్ : బదిలీలో భాగంగా తాడ్వాయి ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన జగదీష్ ను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్, మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్ ,సహకార సంఘం మాజీ చైర్మన్ పులి సంపత్ గౌడ్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య- సునీల్ దొర,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య,జిల్లా కార్యదర్శి తండాల శ్రీను,మేడారం సర్పంచ్ పీరీల భారతి - వెంకన్న , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు,ఆత్మ డైరెక్టర్ మర్రి నరేష్,మండల నాయకులు గంట సాయి రెడ్డి,మడకం శోభన్, ఆలేటి జైపాల్ రెడ్డి,అనుమాండ్ల జగదీష్ ,కోరం నందు,సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ధి రెడ్డి , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

### జిల్లా స్థాయికి ఎంపికైన జెడ్పిహెచ్ఎస్ తాడిచెర్ల విద్యార్థులు

మల్హర్, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఫిజికల్ సైన్స్ కాటారం డివిజనల్ ఇంచార్జ్ వి.కుమారస్వామి పర్యవేక్షణలో విద్యార్తులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని ఫిజికల్ సైన్స్ కాటారం డివిజనల్ ఇంచార్జ్ వి.కుమారస్వామి తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ లో 8 మరియు 9వ తరగతులకు చెందిన తాడిచెర్ల, పెద్దతూండ్ల, మల్లారం,వల్లెంకుంట,రుద్రారం, ఎడ్లపల్లి మోడల్ స్కూల్, కేజీబీవి మల్హర్ రావు మండలానికి చెందిన ఉన్నత పాఠశాలల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున ఈ ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారని ఈ టాలెంట్ టెస్ట్ లో తాడిచెర్ల ఉన్నత పాఠశాలకు చెందిన బి.సిరిచందన, ఎండి శైలాని, పి.వర్ధిని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొంది ఈ నెల 21 న జరిగే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మరియు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కుమారస్వామి, వెంకటేశ్వర్లు ను జెడ్పిహెచ్ఎస్ ప్రదానోపాధ్యాయులు తిరుపతి అభినందించారు. జిల్లా స్థాయిలో సైతం ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

## నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి18,మేజర్ న్యూస్ (సూర్య): స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డియస్. వెంకన్న,ఆర్అండ్ బి డిఈ,విద్యుత్ శాఖ డిఈ, ఆర్అండ్ బిఏఈ లతో కలిసి స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న డివి జన్ కార్యాలయాల సముదా యపు భవనాన్ని బుధవారం పరిశీ లించారు.ఈ సందర్భంగా అయన భవన నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా నిర్మాణపనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి డీఈ సతీష్ కుమార్, విద్యుత్ శాఖ డిఈ సారయ్య,ఆర్అండ్ బి ఏఈ భాస్కర్, విద్యుత్ శాఖ ఏఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

### ఎమ్మెల్యే నాగరాజు ని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

వర్ధన్నపేట ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేసి అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని తన వంతు సహకారం అందిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన పాలకుర్తి





సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిబారాణి రాజేందర్, కౌన్సిలర్లు బెజ్జం పాపరావు, నునావత్ కమిలి, మాలోతు దేవేందర్, తీరుపెల్లి వాణి , ఇతర ముఖ్య నాయకులు బుధవారం బుధవారం హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు చైర్మన్, వైస్ చైర్మన్ , కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించి, వారి విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వర్ధన్నపేట అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచిస్తూ తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపీపీ

- కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటాము
- ఆత్మకూరు మాజీ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి
- ఆత్మకూరు మాజీ సర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి



ఆత్మకూరు ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి ఆత్మకూరు గ్రామ మాజీ సర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి తో కలిసి ఆత్మకూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యకర్త పెరుమాండ్ల దయాకర్ తండ్రి పెరుమాండ్ల ఉప్పలయ్య అనారోగ్యంతో ఆకస్మికంగా మృతిచెందినందున తెలుసుకున్న మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ కార్యకర్తలతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మాజీ సర్పంచ్ తో పాటుగా ఆత్మకూరు పిఎసిఎస్ డైరెక్టర్ నత్తి సుధాకర్, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్ ,మాజీ ఉప సర్పంచ్ తనుగుల జంపయ్య ,పాస్టర్ డేవిడ్ రాజ్ ,వార్డు నెంబర్ నత్తి రవీందర్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నత్తి ఆనందరావు, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి అంకుష్, రేవూరి రవీందర్ రెడ్డి ,కోగిల మహేందర్ మృతుని బంధువులు తదితరులు పాల్గొన్నారు



# క్రమశిక్షణతో చదివితేనే విజయం

- సర్పంచ్ మాచర్ల కుమారస్వామి
- సంక్షేమ హాస్టలను సందర్శించిన సర్పంచ్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 18(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్‌లను గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సదుపాయాలు సమయానికి అందుతున్నాయా లేదా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, హాస్టల్‌లోని వసతి గదులు, భోజనశాల, వంటశాలను పరిశీలించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి, రాబోయే పరీక్షలకు సన్నద్ధం కావాలని ప్రోత్సహించారు. ప్రతిరోజూ ఉదయం గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగరం ఐలయ్య, బీసీ హాస్టల్ వార్డెన్ వీరన్న నాయక్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ సంపత్, బొల్లంపల్లి శ్యామ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఫిజికల్ సైన్స్ మండల్ లెవెల్ టాలెంట్ టెస్ట్



గూడూరు ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్( సూర్య): జడ్పిహెచ్ఎస్ బాలికల హై స్కూల్ లో ఫిజికల్ సైన్స్ మండల్ లెవెల్ టాలెంట్ టెస్ట్ గూడూరు మండల ఫిజికల్ సైన్స్ ఫోరం తరపున నిర్వహించారు ఈ పోటీ పరీక్షకు మండలంలోని 10 హైస్కూల్ పాఠశాలల నుండి 24 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం పాల్గొన్నారు కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ ప్రధానోపాధ్యాయులు సామల సత్యనారాయణ లు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల స్థాయిలో నిర్వహించబడే ఈ టాలెంట్ టెస్టుల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించుకొనగా గూడూరు మండల ఫిజికల్ సైన్స్ ఫోరం కన్వీనర్లు మాటేటి శ్రీధర్ మ ధర్మ లు ఈ టెస్ట్ కి ఇన్చార్జిలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఫిజికల్ సైన్స్ ఫోరం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దిడ్డి అనిల్ కుమార్ పర్యవేక్షించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు మూడవ వార్డు మెంబరు రాజేష్ గారిచే బహుమతి ప్రధానం చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల జ్ఞానాభివృద్ధిలో ఫిజికల్ సైన్స్ కు అధిక ప్రాముఖ్యత ఉన్నదని కొమ్మాలు తెలియజేశారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ టెస్ట్ కి ఇన్విజిలేటరుగా శ్రీ గుర్రాల వెంకటేశ్వర్లు వ్యవహరించారు. మొదటి బహుమతి జి గణేష్ జెడ్పిహెచ్ఎస్ అయోధ్య పురం, రెండవ బహుమతి డి.శ్రీనిధి జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ గూడూరు, మూడవ బహుమతి బి అరవింద్ జడ్.పి.హెచ్.ఎస్ అయోధ్య పురం లు గెలుపొందగా గెలుపొందిన ఈ ముగ్గురు విద్యార్థులు 23 ఫిబ్రవరి న జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ కి హాజరు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ గూడూరు పాఠశాల ఉపాధ్యాయినిలు మండలంలోని ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు నవీన్, స్వప్న, విజయ లు పాల్గొన్నారు.

# హౌస్‌బుజుర్గ్ గ్రామంలో బిఎస్ఎన్ఎల్ మినీ టవర్ కోసం వినతి

- వార్డ్ మెంబర్ షేక్ సలీం పాష



ఆత్మకూరు ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం హౌస్ బుజుర్గ్ గ్రామంలో నెలకొన్న నెట్‌వర్క్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, గ్రామానికి చెందిన 7వ వార్డు మెంబర్ షేక్ సలీం పాషా మరియు సయ్యద్ బషీర్ బుధవారం వరంగల్ జిల్లా బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్( జి ఎం) అరవింద్ ను మర్యాదపూర్వకంగా కలిశామని ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ వ్యవస్థ బలహీనంగా ఉండటం వల్ల విద్యార్థులు, రైతులు మరియు సాధారణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను వారు జి ఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. గ్రామానికి వెంటనే ఒక బిఎస్ఎన్ఎల్ మినీ టవర్ ను మంజూరు చేయాలని కోరుతూ వారు వినతిపత్రాన్ని అందజేశామన్నారు. దీనిపై స్పందించిన జీఎం అరవింద్, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

- వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన డిఎంహెచ్వో రవి రాథోడ్





దంతాలపల్లి,ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఆసుపత్రిలో వైద్యులు రోగులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి,రోగులకు అందుతున్న సేవలు గురించి వైద్యాధికారి డాక్టర్ కవితను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వార్డులో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు.రోగులతో మాట్లాడి వైద్య పరంగా అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఇన్వర్టర్లను పరిశీలించారు.కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కవిత,వెంకటేశ్వరరాజు,సూపర్వైజర్,స్టాఫ్ నర్సులు, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ,డిఈఓ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపయోగపడే రీతిలో విద్యను అభ్యసించాలి

## - ప్రిన్సిపాల్ అరిగాకూటి శ్రీనివాస్ రెడ్డి
## - ప్రభుత్వ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం



నెల్లికుదురు ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులలో ఇంటర్మీడియట్ విద్య అనేది పునాది లాంటిదని, విద్యార్థుల చదువు సమాజానికి ఉపయోగపడే రీతిలో ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో జూనియర్ కాలేజ్ దశ ఎంతో కీలకమని, ఇక్కడ పొందిన విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు వారి భవిష్యత్‌ను దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదువుతూ సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వీడ్కోలు సమావేశంలో అధ్యాపకులు విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకుంటూ భవిష్యత్‌కు సంబంధించిన విలువైన సూచనలు అందించారు. విద్యార్థులు కూడా కళాశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగంగా మాట్లాడారు.సమావేశం అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, సభలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, ప్రకాష్ బాబు, కవిరాజ్, రఘురాం, నాగేశ్వరరావు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సుధాకర్, మహేందర్, రామ్మూర్తి, బాబు, అనిల్ కుమార్, సతీష్, యాకన్న అధ్యాపకేతర సిబ్బంది ప్రదీప్, గౌరీశంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని ఆకస్మికంగా తనిఖీ
## - అధికారులు సమయపాలన పాటించాలి
## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్



మరిపెడ,ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్(సూర్య): గర్భిణీ స్త్రీల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్ అన్నారు.బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బందికి పలు అంశాలపై ఆదేశాలరు జారీ చేశారు.గర్భిణీ స్త్రీలు గర్భందాల్సిన 12 వారాల లోపే తప్పనిసరిగా పేర్లను నమోదు చేసుకునేల చూడాలని ఆదేశించారు. మొదటి,రెండు పరీక్షలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,ఆ తర్వాత పరీక్షలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించాలని సూచించారు.30 ఏళ్లు పైబడిన వారందరికి బీపీ, మధుమేహం,క్యాన్సర్ వంటి వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించి అవసరమైన మందులు అందజేయాలని ఆదేశించారు.అదేవిధంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలు తీరును ఆన్లైన్ పోర్టల్లలో డేటా అప్డేట్లను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.వార్డులో ఉన్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికాని గుగులోతు రవి,డాక్టర్ పూజిత హెల్త్ ఎడ్యుకేటర్ రాజు,స్టాఫ్ నర్సు మమత పాల్గొన్నారు



# భారతీయ ఆత్మగౌరవ శిఖరం

## - ఛత్రపతి శివాజీ మహారాజ్
## - చత్రపతి శివాజీ జయంతి 19 ఫిబ్రవరి సందర్భంగా



కొడకండ్ల,ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య) : భారతదేశ చరిత్రలో ఎందరో రాజులు, చక్రవర్తులు పాలన సాగించారు. కానీ, శతాబ్దాలు గడిచినా ప్రజల హృదయాల్లో నేటికీ చెక్కుచెదరని స్థానం సంపాదించుకున్న మహాయోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్. ఆయన కేవలం ఒక రాజ్యానికి రాజు మాత్రమే కాదు, బానిసత్వంలో మగ్గుతున్న భారతీయులలో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన ఒక గొప్ప ప్రేరణ. ప్రతి ఏటా ఫిబ్రవరి 19న మనం జరుపుకునే 'శివ జయంతి' కేవలం ఒక పండుగ కాదు, అది ఆత్మగౌరవానికి మరియు వీరత్వానికి గుర్తు.పుట్టుక మరియు బాల్యం శివాజీ మహారాజ్ 1630, ఫిబ్రవరి 19న పూణే జిల్లాలోని శివనేరి కోటలో జన్మించారు. తండ్రి షాజీ భోంస్లే బీజాపూర్ సుల్తాన్ వద్ద సేనాధిపతిగా ఉండేవారు.తల్లి జీజాబాయి శివాజీని ఒక గొప్ప వీరుడిగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు.చిన్నతనం నుంచే రామాయణ,మహాభారత గాధలను వినిపిస్తూ,ధర్మ రక్షణ పట్ల ఆయనలో అచంచలమైన భక్తిని నింపారు.శివాజీ గురువు దాదాజీ కొండదేవ్ ఆయనకు యుద్ధ విద్యలలో, పరిపాలనలో శిక్షణ ఇచ్చారు.స్వరాజ్య స్థాపన: ఒక అసాధ్యమైన కల శివాజీ కాలంలో దక్కన్ ప్రాంతం మొఘలులు, బీజాపూర్ మరియు గోల్కొండ సుల్తానుల ఆధీనంలో ఉండేది. హిందువులపై అణచివేత, ఆలయాల ధ్వంసం సర్వసాధారణంగా ఉండేవి. అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో, కేవలం 16 ఏళ్ల వయస్సులోనే శివాజీ "హిందవి స్వరాజ్యం" ప్రజల రాజ్యం స్థాపించాలని ప్రతిజ్ఞ చేశారు. 1646లో 'తోరణ కోట'ను గెలవడంతో శివాజీ విజయయాత్ర ప్రారంభమైంది.తన చుట్టూ ఉన్న మావలా ప్రాంతపు యువకులను ఐక్యం చేసి, ఒక క్రమశిక్షణ కలిగిన సైన్యాన్ని నిర్మించారు. ఆ సైన్యం సంఖ్యలో చిన్నదైనా, పట్టుదలలో కొండంత బలాన్ని కలిగి ఉండేది.గెరిల్లా యుద్ధ తంత్రం గనీమీ కావా శివాజీ మహారాజ్ సైనిక వ్యూహకర్తగా ప్రపంచ ప్రసిద్ధి పొందారు. కొండలు, లోయలు మరియు దట్టమైన అడవులతో కూడిన సహ్యాద్రి ప్రాంతాన్ని తన అనుకూలంగా మార్చుకుని గెరిల్లా యుద్ధ పద్ధతిని అమలు చేశారు. శత్రువు ఊహించని విధంగా మెరుపు దాడి చేసి, పని పూర్తికాగానే అడవుల్లోకి అదృశ్యం కావడం ఆయన ప్రత్యేకత. అఫ్జల్ ఖాన్ వధ: బీజాపూర్ సుల్తాన్ పంపిన బలవంతుడైన అఫ్జల్ ఖాన్‌ను తన తెలివితేటలతో, పులిగోరు వాఘ్ నఖ్ సాయంతో ప్రతాప్‌గఢ్ వద్ద అంతం చేయడం శివాజీ శౌర్యానికి నిదర్శనం. షైస్తా ఖాన్‌పై దాడి: స్వయంగా మొఘల్ సేనాధిపతి షైస్తా ఖాన్ పూణేలోని లాల్ మహల్‌లో ఉన్నప్పుడు,అర్ధరాత్రి సాహసోపేతమైన దాడి చేసి అతడి వేళ్లను నరికేసి తరిమికొట్టారు. పాలనా దక్షత: ప్రజల రాజు శివాజీ కేవలం యుద్ధ వీరుడు మాత్రమే కాదు, అత్యంత సమర్థుడైన పాలకుడు. ఆయన పరిపాలనలో కొన్ని ముఖ్యమైన అంశాలు: అష్టప్రధాన్ మండలి: పరిపాలన సౌలభ్యం కోసం ఎనిమిది మంది మంత్రులతో కూడిన మండలిని ఏర్పాటు చేశారు. స్త్రీల పట్ల గౌరవం: యుద్ధంలో గెలిచినప్పుడు శత్రువుల మహిళలను కూడా అత్యంత గౌరవంగా చూసేవారు. పరస్త్రీని తల్లిగా భావించే సంస్కృతిని ఆయన కఠినంగా అమలు చేశారు. రైతు సంక్షేమం: మధ్యవర్తుల ప్రమేయం లేకుండా భూమిని సర్వే చేయించి, పన్నులను నిర్ణయించారు. కరువు సమయాల్లో రైతులకు విత్తనాలు, రుణాలు ఇచ్చి ఆదుకునేవారు. నౌకాదళం: సముద్ర తీర రక్షణ ప్రాముఖ్యతను గుర్తించిన మొదటి భారతీయ రాజు శివాజీ. అందుకే ఆయన్ని "భారతీయ నౌకాదళ పితామహుడు" అని పిలుస్తారు. ఆగ్రా పలాయనం: ధైర్యానికి మారుపేరు మొఘల్ చక్రవర్తి ఔరంగజేబుతో కుదిరిన ఒప్పందం ప్రకారం శివాజీ ఆగ్రా వెళ్లారు. అక్కడ ఆయనకు తగిన గౌరవం లభించకపోగా, గృహ నిర్బంధంలో ఉంచారు. కానీ, అధైర్యపడకుండా పండ్ల గంపల్లో దాక్కుని తప్పించుకుని తిరిగి రాయగఢ్ చేరుకోవడం ఒక అద్భుతమైన సాహస గాథ. ఇది ఆయన రాజకీయ చతురతను తెలియజేస్తుంది. పట్టాభిషేకం మరియు స్వరాజ్య వైభవం 1674, జూన్ 6న రాయగఢ్ కోటలో శివాజీ మహారాజ్‌కు శాస్త్రోక్తంగా పట్టాభిషేకం జరిగింది. అప్పుడే ఆయనకు "ఛత్రపతి" అనే బిరుదు లభించింది. అది హిందూ సమాజానికి ఒక కొత్త ఆశను ఇచ్చింది. దాదాపు 300 ఏళ్ల తర్వాత ఒక స్వతంత్ర హిందూ సామ్రాజ్యం ఆవిర్భవించింది. శివాజీ మహారాజ్ జీవించింది 50 ఏళ్లు (1630-1680) మాత్రమే కావచ్చు, కానీ ఆయన స్థాపించిన ఆదర్శాలు యుగయుగాల వరకు నిలిచి ఉంటాయి. ఆయన ఎప్పుడూ ఒక కులానికో, ఒక మతానికో పరిమితమైన నాయకుడు కాదు. అన్యాయాన్ని ఎదిరించిన ప్రతి భారతీయుడికి ఆయన ఒక ఐకాన్. నేటి తరం శివాజీ మహారాజ్ నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. ధైర్యం, ఆత్మవిశ్వాసం, ప్రణాళికాబద్ధమైన పనితీరు మరియు దేశం పట్ల భక్తి ఉంటే ఎంతటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయవచ్చని ఆయన నిరూపించారు. ఆయన జయంతి వేళ మనం కేవలం నినాదాలు చేయడం మాత్రమే కాదు, ఆయన చూపిన ధర్మ మార్గంలో నడవడానికి ప్రయత్నించడమే నిజమైన నివాళి.

వ్యాసకర్త పేరు : అశోక్ పోగు సైకాలజిస్ట్ & మోటివేషనల్ స్పీకర్.
9391117100.

# భూపతిపేట రైతు వేదికలో జాతీయ సహజ వ్యవసాయంపై అవగాహన సదస్సు

## - మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్




గూడూరు ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్( సూర్య): భూపతిపేట రైతు వేదిక లో బుధవారం రోజున రైతులకు మహిళా సంఘాల గ్రూపుల కు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ సహజ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సహజ వ్యవసాయం గురించి మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ సహజ వ్యవసాయం పద్ధతి ద్వారా భూమి సహజ గుణాన్ని పెంపోధించి రసాయన ఎరువులు, పురుగు మందుల వినయోగం ను తగ్గించి సహజ ఎరువులు, కాషాయాలు, వంటి వాటిని గ్రామం లోనే తయారు చేసుకొని రైతు లు తక్కువ పెట్టుబడి తో పాటు భూమి ఆరోగ్యానికి మంచి జరుగుతుందని సేంద్రియ ఎరువు తయారు చేయడానికి మహిళా సంఘాల వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో భూపతిపేట గ్రామ ఏవో అలేఖ్య,సర్పంచ్ భూక్యా హేమ్లు ,ఉప సర్పంచ్ వెంకన్న గారు,ఆవుల అశోక్,ముంజల యాకయ్య,భూక్యా పల్లవి,యశోద,దీపిక,మరియు భూపతిపేట రైతులు, ఎస్ ఎస్ జి గ్రూప్ లీడర్స్ మరియు , ఏఈఓ లు వినయ్, మనోజ్,సుస్మిత పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



దంతాలపల్లి,ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుదవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో పాటు పడుతుందని అన్నారు.కార్యక్రమంలో 26 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.దీనిలో మొదటి బహుమతిని సనా జోహ్రా, రెండవ బహుమతి అశ్వీత, మూడవ బహుమతి చిల్ల సహస్ర పొందారిని తెలిపారు.ఈ బహుమతులను దాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య కుమార్తె మంగళపల్లి నిఖిత అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా లాస్య శ్రీ, డిఈఓగా హర్షవర్ధన్, ఎంఈఓగా సాత్విక్, హెడ్మాస్టర్ గా తనుశ్రీ గారు వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి, కృష్ణ, రోజాకుమారి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

## - విద్యార్థుల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించాలి
## - కొత్తగూడ మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ

కొత్తగూడ ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్ (సూర్య) : ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ని స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల కొత్తగూడ నందు




నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు సైన్స్ దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ చిన్న చిన్న ఆదేశాలను అందిస్తే మానవుడు చేయలేనంత పనిని ఈరోజు కృత్రిమ మేధా ద్వారాసాధించగలుగుతున్నాడని తెలిపారు. అలాగే మండలంలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో కూడా ఇలాంటి ప్రతిభనే కనబరచాలని తెలిపారు.ఈ టెస్ట్ లో మండలంలో ఉన్న ఆరు పాఠశాలలో పాల్గొనగా జడ్.పి.హెచ్.ఎస్ పోగుళ్లపల్లి విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించారుఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ ఉపాధ్యాయుడు డి సుధాకర్, కిషన్, మస్తాన్, కవిత, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కెరీర్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

## - రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి
## - ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి



దంతాలపల్లి ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): కెరియర్ అపార్చునిటీస్ ఇన్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో భాగంగా బుదవారం దంతాలపల్లి జడ్పిహెచ్ఎస్ లో ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో కెరీర్ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్య క్రమంలో ఎన్ఐటి రిటైర్డ్ ప్రొఫెసర్ సిహెచ్ లక్ష్మారెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితానికి,మానవాళి ఎదుగుదలకు సైన్సే ఉన్నతమైన మార్గం,సైన్స్ లేకపోతే సమాజ ప్రగతి లేదు అని వివరిస్తూ,మూఢ నమ్మకాలను నమ్మకూడదని విద్యార్థులకు తెలిపారు.మన దేశం 2040 వరకు అభివృద్ధి చెందిన దేశం కావాలంటే ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి మాట్లా డుతూ లక్ష్మారెడ్డి సూచించిన మంచి మాటలను అర్థం చేసుకోవాలని,వాటిని విద్యార్థులు పాటించినప్పుడు దేశ ప్రగతి ముందుకు వెళుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

## - ఒకరు మృతి



గూడూరు ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య) రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన గూడూరు మండలంలో బొద్దుగొండ గ్రామంలో చోటుచేసుకుంది గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజుఉదయం 10:30 గంటలకు బొద్దుగొండ గ్రామ శివారు భారత్ పెట్రోల్ బంక్ దగ్గరలో బయ్యారం మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పొడుగు నరసయ్య తండ్రి రామయ్య 60 సంవత్సరాలు అను వ్యక్తి జగన్నాయకులగూడెం లో గల తన కూతురు దగ్గరకు వస్తుండగా గూడూరు నుండి మహబూబాబాద్ వైపు బైకు పై వెళుతున్న పెద్దమాముల నాగరాజు తండ్రి శ్రీహరి 33 సంవత్సరాలు ఎస్సీ మాదిగ గ్రామం కంబాలపల్లి అను అతడు తన యొక్క ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనానికి ఢీకొట్టగా బలమైన గాయాలు కాగా వెంటనే 108 అంబులెన్సులో మహబూబాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స చేయిస్తు ఉండగా మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు మరణించడం జరిగిందని ఈ మృతిపై మృతుడి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు.

# పద్మ చక్ర అవార్డుకు ఎంపికైన గుమ్మడవెల్లి సోమన్న



దేవరుప్పుల ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామనికి చెందిన గుమ్మడవెల్లి సోమన్న పద్మశాలి ముద్దుబిడ్డ ఫిబ్రవరి 22 ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో పద్మ చక్ర అవార్డ్ అందుకోనున్నట్లు తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తిరిగి రాస్తారోకో సకలజనుల సమ్మె వంటవార్పు బందు తదితర కార్యక్రమంలో ముందుండి నడిచిన వ్యక్తి ఎన్నో బైండొవర్స్ జరిగినవి ప్రజలకు ఉపయోగపడే లఘుచిత్రాలు తీసి మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి గుమ్మడవెల్లి సోమన్న ప్రస్తుతం ఫోటోగ్రాఫర్ గా గ్రామంలో ప్రజలకు సేవలు అందిస్తూ జీవనం గడుపుచున్నారు. తెలంగాణ రాష్ట్రం సాధన కోసం సీనియర్ ఫోటోగ్రాఫర్ గా గ్రామ ప్రజలకు సేవచేస్తూ చుట్టుపక్కల గ్రామాలకు సేవలను అందిస్తున్నాడు ఇటువంటి వ్యక్తి సేవను గుర్తించి ఈ పద్మచక్ర అవార్డు ఇవ్వడం జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ సి.వి శ్రీనివాసరావు కు ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేస్తున్నానని సోమన్న అన్నారు.

# బ్రెయిన్ వ్యాధి సంబంధిత వ్యక్తికి ఎల్ఓసి అందజేసిన నాగపూరి కిరణ్ కుమార్ గౌడ్

## - నిరుపేద ముదిరాజ్ కుటుంబానికి చెందిన బండ శ్రీను బ్రెయిన్ వ్యాధితో బాధపడుతుండగా 2,50,000 ఎల్ ఓసి ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్



బచ్చన్నపేట ఫిబ్రవరి 18 మేజర్ న్యూ స్ (సూర్య) బచ్చన్నపేట మండలం బసిరెడ్డిపల్లి గ్రామ నిరుపేద ముదిరాజ్ సామాజిక వర్గ కుటుంబానికి చెందిన గడ్డు బండ శ్రీను బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, స్థానిక గ్రామ సర్పంచ్ నల్ల మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బాలగొని కనకయ్య కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకురాగా 2,50,000 ఎల్ఓసి ని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సహకారముతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు ఈ కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్ నల్ల మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బాలగొని కనకయ్య, జిల్లా సీనియర్ నాయకులు ఎదునూరి రవీందర్, నాయకులు బైరోగోని వెంకటయ్య, కుక్కసావు రామచంద్రం, కొన్నబోయిన నూతన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# తపాలా భీమాతో కుటుంబానికి అండ

## - నామినీకి రూ.3.75 లక్షల చెక్కు అందజేత



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 18(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన గడల రాజయ్య తీసుకున్న తపాలా భీమా పాలసీ ఆయన కుటుంబానికి ఆర్థిక అండగా నిలిచింది. నెలకు రూ.850 ప్రీమియంతో రూ.2 లక్షల విలువ గల తపాలా భీమా పాలసీని గ్రామ పోస్టాఫీసులో తీసుకున్న రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీనితో నామినీ అయిన ఆయన భార్య గడల రాజమ్మకు రూ.3 లక్షల 75 వేల విలువ గల చెక్కును తపాలా శాఖ అధికారులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా తపాలా శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ లక్ష్మీ సత్యబాబు మాట్లాడుతూ.. ఇతర బీమా సంస్థలతో పోలిస్తే పూర్తి ప్రభుత్వ హామీతో ఇన్సూరెన్స్ సదుపాయం కేవలం ఇండియా పోస్ట్ ద్వారా మాత్రమే లభిస్తుందని తెలిపారు. తక్కువ ప్రీమియంతో అధిక బోనస్ అందించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించుకోవాలని సూచించారు. తపాలా శాఖ ఇన్సూరెన్స్‌తో పాటు వివిధ రకాల పొదుపు పథకాలు కూడా అందిస్తున్నదని వివరించారు. గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ.. 150 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన తపాలా శాఖ సేవలు విశ్వసనీయమని తెలిపారు. గట్లనర్సింగాపూర్‌ను సంపూర్ణ భీమా గ్రామంగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# జడ్.పి.హెచ్.ఎస్. పోగుళ్లపల్లి పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి ఎ,సంతోష్





కొత్తగూడ ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పోగుళ్లపల్లి పాఠశాలను అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సంతోష్ (జిల్లా విద్యాశాఖ మహబూబాబాద్) సందర్శించి పదవ వ తరగతి విద్యార్థుల యొక్క అభ్యసన ఫలితాలను, మూల్యాంకనం చేసిన పరీక్ష పేపర్లను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో సంభాషిస్తూ రోజువారిగా సబ్జెక్టు వారిగా టైం టేబుల్ విభజించుకొని వెనుకబడిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఆ తరువాత పాఠశాలలో సాయంకాలం పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు సిహెచ్. విష్ణువర్ధన్ రావు, ఉపాధ్యాయులు నెల్లుట్లభాస్కర్,ఎన్, సుమన్ , డి.సుధాకర్, ఎం. రాజ్ కుమార్ ఎండీ. పాషాబియా, ఓ. సాంబయ్య ఏ .వసంత జే.జుమ్యాలాల్ ,బి. శ్రీలత, వి. మదన్ మోహన్, టి.బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




# స్పెషల్ కిడ్స్ జిగ్జాగ్ రన్నింగ్ రేసులో ప్రథమ బహుమతి గెలుచుకున్న రవి వర్మ




బచ్చన్నపేట ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్(సూర్య) : బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన తమ్ముడి రవి వర్మ హైదరాబాదులో జరిగిన స్పెషల్ కిడ్స్ జిగ్జాగ్ రన్నింగ్ రేస్ లో ప్రథమ విజేతగా నిలిచారు అనంతరం వారి టీచర్స్ మాట్లాడుతూ స్పెషల్ ఫీడ్స్ రవి వర్మ జిగ్జాగ్ రన్నింగ్ రేసులో ప్రథమ బహుమతి గెలుపొందడం చాలా ఆనందకరమైన విషయమని చదువుతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించే క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ఇలాంటి విజయాలు మరిఎన్నో సాధించాలని కోరారు.వారి తల్లిదండ్రులు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి కుమారుడి ప్రోత్సాహంలో ముందున్న టీచర్స్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీడీవోను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



దేవరుప్పుల ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో మేనక ఫౌండేల్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు. మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్ అవసరాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డిగూడెం సర్పంచ్ చింత రవి బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మండల అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు సీనియర్ నాయకులు మరాటి కృష్ణ తాళ్లపెల్లి యాదగిరి తాటిపెల్లి మహేష్ గుండె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శ్రద్ధతో విద్యను అభ్యసించాలి

## - పదిలో ఉత్తమ ఫలితాలను సాధించాలి

## - జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్



పెద్దవంగర, ఫిబ్రవరి 18, (సూర్య న్యూస్); ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరాలంటే శ్రద్ధతో విద్యను అభ్యసించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ అన్నారు. బుధవారం పెద్దవంగరం మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పెద్దవంగర, వడ్డేకొత్తపల్లి,చిట్యాల, బొమ్మకల్ మరియు ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి వి రాజేశ్వర్ సందర్శించి విద్య ప్రమాణాల అమలు తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు సమావేశం వార్షిక పరీక్షల దృష్ట్యా తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు సూచనలు, పాఠ్యాంశాల పునఃశ్చరణ విధానం మరియు ఉత్తమ ఫలితాలు సాధనకు అనుసరించాల్సిన మార్గదర్శకాలపై పలు సూచనలు సలహాలు చేశారు. ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి విద్యార్థుల అభ్యాసస్థాయిని ప్రత్యక్షంగా పరీక్షించి ఫౌండేషన్ లిటరసీ, స్కిల్స్ పై కార్యక్రమంను పరిశీలించారు. విద్యార్థుల మరియు గణిత నైపుణ్యాలపై సమీక్ష నిర్వహించి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తగు మార్గదర్శకాలను ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయులకు తగు సూచనలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారీ అప్పారావు, ప్రధానోపాధ్యాయులు ఏ విజయ్ కుమార్, లీలాశోభారాణి, శేషవల్లి, రాజలింగం, సత్యనారాయణ రెడ్డి, తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, సిఆర్పి సంతోష్ తదితరులు ఉన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

- మరిపెడ పట్టణ నూతన పాలకవర్గానికి అభినందనలు
- ప్రజల నమ్మకం నిలబెడుతూ ప్రభుత్వాన్ని బలపరచాలి
- సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి
- మరిపెడ పట్టణంలో విప్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో తేనేటి విందు



మరిపెడ,ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్(సూర్య):ప్రజా ఆశీర్వాదంతో కొలువుదీరిన మరిపెడ పట్టణ నూతన పాలకవర్గం సమిష్టిగా కృషి చేస్తూ పట్టణ అభివృద్ధికి బాటలు వెయ్యాలని సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోనీ ఆర్ అండ్ బి అతిథి గృహంలో విప్, ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తేనేటివి విందుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మరిపెడ పట్టణ నూతన పాలకవర్గం చైర్పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్ పర్సన్ కాలం సునితా రవీందర్ రెడ్డి లతో పాటుగా కౌన్సిలర్లు, కాంగ్రెస్ శ్రేణులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పాలకవర్గంతో ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు సకాలంలో సంక్షేమం అందుతుందని, పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందని అన్నారు. ప్రజాభీష్టంతో ఏర్పాటైన పాలకవర్గం పట్టణ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరింత బలపరిచే విధంగా ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,యువ నాయకులు కుడితి నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మచ్చ వెంకట నరసయ్య,కొంపెల్లి సురేందర్ రెడ్డి,షేక్ అబ్బల్, గుండగాని వెంకన్న,ప్రసాద్, గంగయ్య,మహేష్, కౌన్సిలర్లు తిరుపతి నాయక్, రాములు,రాము,కాంతమ్మ, గుగులోతు నీలా లచ్చిరం, జాటోత్ సురేషు,రమేష్, పట్టణ నాయకులు బోడ రవి,చిన్న,బాల్య,శ్రీను, శ్రీనివాస్,దస్రు నాయక్, నరేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా రెండోసారి కౌన్సిలర్‌తో వరించిన చైర్‌పర్సన్

- తండ్రి నుంచి రాజకీయ వారసత్వం
- ఉన్నత విద్యావంతుల కుటుంబ నేపథ్యం
- అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదంతో ముందుకు
- చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డికి ప్రజా అభినందనలు



మరిపెడ,ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ ప్రజలు కాంగ్రెస్ ప్రజా పాలనను మెచ్చి పట్టం కట్టారు. పట్టణంలోని మొత్తం 15వార్డులకు గానూ కాంగ్రెస్ పార్టీ నుంచి 9మంది కౌన్సిలర్లు విజయ ఢంకా మోగించి పాలక వర్గం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలోనే వరుసగా రెండో సారి ప్రజా ఆశీర్వాదంతో వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి కి అధిష్టానం, మెజార్టీ కౌన్సిలర్లు పట్టణ పగ్గాలు అప్పగిస్తూ చైర్‌పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తండ్రి నుంచి రాజకీయ వారసత్వం పుణికి పుచ్చుకుని గడచిన పదేళ్లలో ప్రజలతో మమేకమై ప్రజా క్షేత్రంలో రాణించారు.

**విద్యావంతుల కుటుంబం.**

భర్త వీసారపు శ్రీపాల్ రెడ్డి విద్య ప్రాముఖ్యతను గుర్తించి మున్సిపాలిటీ కేంద్రంలో విద్యా సంస్థలు (1996లో వివేకానంద ఉన్నత పాఠశాల,2011లో రెయిన్బో గ్లామర్ స్కూల్) స్థాపించి 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోని అనేక మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చి దిద్దిన అపార అనుభవం కలదు. అదేవిధంగా మూడు సంవత్సరాలు లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు మండల స్థాయిలో జరిగే ప్రతి సేవ కార్యక్రమాలలో ముందుండేవారు. అదే విధంగా కుమారుడు అమెరికాలో సాఫ్ట్ వేర్ చేస్తుండగా,కుమార్తె మెడిసిన్ పూర్తి చేశారు.

**కుటుంబ,రాజకీయ నేపథ్యం....**

వీసారపు ప్రగతి స్వతహాగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగా తండ్రి టేకుల యాదగిరి రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ అనంతరం తొర్రూర్ మార్కెట్ చైర్మన్ గా, తల్లి టేకుల సుశీల పెదనాగారం గ్రామ సర్పంచ్ గా (ఏకగ్రీవం),నరసింహులపేట మండల ఎంపీపీగా (ఏకగ్రీవం) పనిచేశారు. తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న వీసారపు ప్రగతి 2020లో మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ గా (ఏకగ్రీవం),పనిచేసే ప్రస్తుతం మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్ గా ఎన్నికయ్యారు. తను స్వతహాగా రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని రావడంతో పాటు అన్ని రంగాల్లో అనుభవం, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్,పార్టీ నాయకత్వానికి అనుకూలంగా ఉండడంతో పార్టీ అధిష్టానం వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డిని గుర్తించి మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ పీఠాన్ని కట్టబెట్టింది. స్వతహాగా సౌమ్యులుగా పేరొందిన వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డిలకు అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి పేరు, రాజకీయ అనుభవం కలిగి ఉండటం కలిసొచ్చే అంశం. అన్ని విధాలుగా అర్హులైన నాయకురాలు చైర్ పర్సన్ కావడంతో మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని మున్సిపాలిటీ ప్రజలు ఆశిస్తున్నారు.



# విద్యార్థులకు సైకిళ్ళను పంపిణీ చేసిన సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్



గూడూరు ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం రోజున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు ఫర్ మీ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఈవెంట్ కండక్ట్ చేసి ఈవెంట్ లో పాల్గొన్న విద్యార్థులకు దూరం నుండి ప్రయాణం చేసుకుంటూ పాఠశాలకు చదువుకోవడానికి వస్తున్న విద్యార్థులకు సైకిల్లను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ పంపిణీ చేశారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతోనే మహిళల సాధికారత

- కొత్తకొండలో 'సఖి' అవగాహన కార్యక్రమం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 18(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలో మహిళల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు బుధవారం 'సఖి' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని వివో కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, సర్వోదయ సంస్థ యూత్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. సూపర్వైజర్ అనితాదేవి మాట్లాడుతూ.. మహిళలు తమ హక్కులను తెలుసుకుని సమస్యలపై ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు. సఖి కేస్ వర్కర్ భారతి సఖి కేంద్రం అందిస్తున్న సేవలను వివరించారు. గృహ హింస, లైంగిక వేధింపులు తదితర సమస్యలపై న్యాయ సలహాలు, కౌన్సెలింగ్, తక్షణ సహాయం అందిస్తామని తెలిపారు. అవసరమైతే 181 మహిళా హెల్ప్‌లైన్, 1098 చైల్డ్‌లైన్‌కు కాల్ చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సునీత, మానస, జయవర్ధన్, శ్రీలత, సోని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎర్రబెల్లి ఉషా దయాకర్ పుట్టినరోజు వేడుకలు



పెద్దవంగర, ఫిబ్రవరి 18, (సూర్య న్యూస్); పేదల పెన్నిధి ఉషా దయాకర్ అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. బుధవారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రయ్య శర్మ, శ్రీరామ్ సంజయ్, కేశబోయిన కుమారస్వామి, ఆరుట్ల వెంకటరెడ్డి, శ్రీరామ్ రాము, చిలుక బిక్షపతి, మైలపాక అనిల్, దంతాలపల్లి జనార్ధన్, బొల్లి సతీష్, సంగని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పారదర్శకంగా చేపట్టాలి

## - సర్పంచ్ గూడెల్లి కల్పన తిరుపతిరెడ్డి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మల్లారం పంచాయితీలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను గ్రామ సర్పంచ్ గూడెల్లి కల్పన తిరుపతి రెడ్డి బుధవారం ప్రారంభించారు. గ్రామ పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఆమె కూలీలతో ముచ్చటించి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధిలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తుందని, ఈ పథకం ద్వారా గ్రామీణులకు ఉపాధి లభించడంతో పాటు మౌలిక వసతులు మెరుగుపడతాయని తెలిపారు. పనులు నాణ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కూలీలకు వేతనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# విపత్తుల సమయంలో ధైర్యంగా ఉండాలి

- అద్భుతంగా ఎన్డీఆర్ఎఫ్ ,మెడికల్,ఫైర్ మాక్ డ్రిల్
- వరదల సమయం లో జాగ్రత్త చర్యల పైన అవగహన
- విపత్తుల సమయంలో ధైర్యం గా ఉండాలి
- రక్షణ చర్యల పైన అవగాహన ముఖ్యం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





లింగాలఘణపురం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య) : అకాల వర్షాలు , విపత్కర పరిస్థితుల సమయం లో తీసుకోవలిసిన చర్యల పైన ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజల్లో విపత్తుల పట్ల అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యం తో హైదరాబాద్‌కు చెందిన 10వ బెటాలియన్ నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఎన్డీఆర్ఎఫ్ బృందం ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ ముఖేష్ కుమార్, సెకండ్ ఇన్‌చార్జ్ ఏఎస్సై రొడ్డా మద్దిలెట్టి బృందం లోని హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ ఇతర సిబ్బంది అలాగే జిల్లా మెడికల్ కాలేజ్ బృందం, జిల్లా అగ్ని మాపాక శాఖ అధికారులు అకాల వర్షాల వల్ల వరదలు సంభవించినప్పుడు ప్రజలు ఎలా అప్రమత్తం గా ఉండాలి, తక్షణమే ఎలా స్పందించి ఎలా బయట పడాలి అనే తదితర అంశాల పైన బుధవారం నెల్లుట్ల చెరువు వద్ద చక్కటి మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుండపోత గా వర్షాలు కురిసి వరదలు సంభవించినప్పుడు ప్రజలు భయపడకుండా ధైర్యం గా ఉండాలన్నారు. ముఖ్యం గా లోతట్టు ప్రాంతాల ప్రజలు అలర్ట్ గా ఉండాలని వరదల్లో చిక్కుకున్నప్పుడు ఎలా బయట పడాలో తెలుసుకునేందుకు ఈ మాక్ డ్రిల్ కార్యక్రమం ఎంత గానో దోహదపడుతుందన్నారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలో విపత్తు నివారణ లో భాగం గా ప్రాణ నష్టాలను నివారించడంలో ఎన్డీఆర్ఎఫ్, మెడికల్, ఫైర్ అధికారుల పాత్ర కీలకమన్నారు.అనంతరంఎన్డీఆర్ఎఫ్ , మెడికల్ బృందం, వరదల్లో చిక్కుకున్న ప్రజలు ఎలా బయట పడాలి ఈత వచ్చినవారు, అలాగే ఈత రాని వారు ఎలాంటి ట్రిక్స్ ని పాటించాలి ఎవరి ప్రాణాలకైనా ముప్పు వాటిల్లితే వారిని ఎలా కాపాడాలి, తక్షణమే తీసుకోవలిసిన చర్యల పైన ప్రాక్టికల్ గా చక్కగా వివరించారు. అలాగే అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి,గృహాల్లో గ్యాస్ వాడకం పట్ల ఎలా జాగ్రత్త గా ఉండాలి అనే అంశాల మీద అగ్ని మపాక అధికారులు సవివరంగా తెలిపారు. ఈ మాక్ డ్రిల్ నిర్వహణ వల్ల చాలా అవగాహన కలిగిందని... ఇలాంటి కార్యక్రమాలు భయాలను తొలిగించి తక్షణమే తీసుకోవలిసిన చర్యలను సులభం గా అర్థం చేసుకునే అవకాశాన్ని కలిగిస్తాయని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ఆర్డీవో గోపిరామ్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ,లింఘాలఘనపూర్ తహసీల్దార్, సిజెబిటి లో జరుగుతున్న ట్రైనింగ్ లో ఉన్న 5 మండలాల సర్పంచ్ లు(చిల్పూర్, స్టేషన్ ఘనపూర్, జాఫర్గఢ్, రఘునాథ్ పల్లి,లింఘాల ఘనపూర్ ) నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు జన్మదిన వేడుకలు



దేవరుప్పుల ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బీఆర్ఎస్ శ్రేణులు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం కామరెడ్డిగూడెం సర్పంచ్ చింత రవి మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు కారుపోతుల బిక్షపతి తోటకూరి కిష్టయ్య అనంతోజు కృష్ణమూర్తి చిలుపూరం సోమయ్య దేవరుప్పుల గ్రామ పార్టీ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు కారుపోతుల యాదగిరి భాషిపాక అబ్బయ్య మరాఠి కృష్ణ మరాఠి కొండయ్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం

### - రూ. 50 వేలు నగదు అందజేత



గార్ల, 18 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) గత 1982–83వ విద్యా సంవత్సరంలో 10వ, తరగతి పూర్వ విద్యార్థిని-విద్యార్థులు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలల అభివృద్ధి కోసం ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లుకు రూ. 30,000 వేలు సత్యనారాయణకు 20,000 వేలు నగదుగా బుధవారం స్వయంగా అందజేశారు. ఆయా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి పనులు చేయించాలను పూర్వ విద్యార్థులు కోరారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించామని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జిలాని, జితేందర్ కుమార్ అగర్వాల్ , పుల్లఖడం వేణు, ప్రభుత్వ ఉపాధ్యాయులు అబ్దుల్లా, కే ఎల్ ఎన్ చార్యులు, మహమ్మద్ అఫ్జర్ లతో పాటు ఉపాధ్యాయులు మాచర్ల సుందర్ కుమార్, వెంకట్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలకు ఎంపికైన రిత్విక్



దేవరుప్పుల ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యాన నిర్వహించిన మండల స్థాయి ప్రతిభాపాటవ పోటీలలో మాధాపురం ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి ధరావత్ రిత్విక్ ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రిత్విక్ ను, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు రాయబారపు అశోక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరగోని రమేశ్ అభినందించారు. పాఠశాల సహోపాధ్యాయులు పసునూరి సోమరాజు, గౌరిశెట్టి మాధవి, వంగ శివలింగం, బైరి అశోక్, సలాది సత్తయ్య, దివిటి వెంకటేశ్వర్లు విద్యార్థికి, ఉపాధ్యాయునికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బయ్యారం మండలంలో మట్టినమూనాల పై అవగాహన





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఫిబ్రవరి 18.బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఆధ్వర్యంలో మట్టినమూనాలపై అవగాహన,శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.ఆయన నేల ఆరోగ్య పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు వ్యవసాయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మట్టినమూనాలు సేకరించే సరైన పద్ధతులు,నమూనాలు తీసుకునే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, మట్టి పరీక్షల ప్రాముఖ్యత,నేల ఆరోగ్య కార్డు ప్రయోజనాల గురించి విపులంగా వివరించారు.మట్టి పరీక్షల ద్వారా భూమిలో ఉన్న పోషకాల స్థాయిని తెలుసుకుని, అవసరమైన ఎరువులను సమతుల్యంగా వినియోగించడం ద్వారా ఖర్చులు తగ్గించి అధిక దిగుబడులు సాధించవచ్చని తెలియజేశారు.వ్యవసాయ రంగంలో శాస్త్రీయ విధానాలను అనుసరించడంలో యువత పాత్ర కీలకమని తెలియజేశారు.విద్యార్థులు గ్రామ పరిధిలోని రైతు పొలాల నుండి 50 మట్టినమూనాలను సేకరించి పరీక్షలకు పంపించేందుకు సూచనలు చేశారు.ప్రతి నమూనా శాస్త్రీయ విధానంలో సేకరించి,సరైన లేబులింగ్‌తో సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి

- వార్డు సభ్యురాలకు ఘన సన్మానం..
- సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్

మరిపెడ,ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్(సూర్య): నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలని గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ఇతర సంక్షేమ పథకాలను పేదలందరికీ అందించే విధంగా చూడాలని,సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు.బుధవారం అబ్బాయిపాలెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్,మండల ఆర్గనైజర్ బాణాల రాజయ్య లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వరస ఎన్నికలతో ప్రజాపాలన స్థబించి పోతుందని మున్సిపాలిటీ ఎన్నికలు కోడ్ పోకముందే మళ్లీ ఎంపిటిసి ఎన్నికలు ముందు కొస్తున్నట్లు తెలిపారు.దీంతో రైతులకు ఇవ్వాల్సిన బోనసు, మహిళలకు ఇవ్వాల్సిన 2500,ఆసరా పింఛన్లకు పెరగవలసిన పింఛన్లు ఆటంకంగా మారుతుయన్నారు.ఇది ఇలా ఉండగా ఇటీవల కాలంలో జరుగుతున్న ఎన్నికల్లో రాజకీయ ప్రాబల్యంతో డబ్బు మద్యం ఏరులై పారుతున్న ఎలక్షన్ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేయడం వల్లనే విచ్చలవిడిగా ఓటర్లను కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే మరోపక్క చాప కింద నీరుల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని,నూతన విద్యుత్ చట్టం,రైతు వ్యతిరేక చట్టాలు, కార్మికులకు ముప్పుగలుగే చట్టాలను తీసుకొస్తుందని వాపోయారు.ప్రజలు ఓట్లు డబ్బు మద్యం చుట్టూ తిరుగుతూ పాలకుల విధానాలను ఎండగట్టలేక పోతున్నారని అసహనం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునే విధానానికి స్వస్తి పలకాలన్నారు. వార్డు సభ్యురాలకు ఘన సన్మానం.. డిసెంబర్ 17 న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా అబ్బాయిపాలెం గ్రామపంచాయతీ నుండి సిపిఎం వార్డు సభ్యురాలుగా గెలిచిన నందిపాటి ఉప్పలమ్మ వెంకన్న లను సిపిఎం మండల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, నాయకులు బాణాల రాజయ్య,గ్రామ మాజీ ఉపసర్పంచ్ జిన్నా లచ్చయ్య,మాజీ వార్డ్ సభ్యురాలు జిన్నా మాధవి,కొండ ఉప్పలయ్య, వెంకన్న,జామ్మూర్తి, సైదులు, తదితరులు ఉన్నారు.



# ఏనుగుల సుగుణమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన సొసైటీ మాజీ చైర్మన్





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, బయ్యారం మండలం ఇర్సులాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ఉప సర్పంచ్ ఏనుగుల రాకేష్ మాతృమూర్తి ఏనుగుల సుగుణమ్మ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న బయ్యారం సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి సుగుణమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.సుగుణమ్మ మరణం బాధాకరమని అన్నారు. అనంతరం రాకేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి అమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అదేవిధంగా మండల కేంద్రంలోని సింగారపు శ్రీనివాస్ భార్య సింగారపు శైలజ మంగళవారం రాత్రి గుండె పోటుతో మరణించారు.శైలజ భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి బాధితుడు శ్రీనివాస్ నీ ఓదార్చి,మనో ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో వేల్పుల శ్రీనివాస్,వార్డు సభ్యులు వీరబోయిన సంపత్ యాదవ్,షేక్ జానీ,మంగీలాల్, రాంచంద్రపురం ఉప సర్పంచ్ తొట్టి కృష్ణ,రసమల్ల నాగేశ్వరరావు, చెరుకుపల్లి నర్సయ్య,సీపీఎం మండల నాయకులు అంగిరేకుల నాగేశ్వరరావు,తమ్మిశెట్టి వెంకటపతి,పగడాల శ్రీనివాస్,పోతుగంటి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఫిబ్రవరి 18. బయ్యారం మండలం కొత్త ఇర్సులాపురం గ్రామపంచాయతీకి చెందిన బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపసర్పంచ్ ఎనుగుల రాకేష్ తల్లి ఎనుగుల సుగుణమ్మ మంగళవారం అనారోగ్యంతో చనిపోగా భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు.అదేవిధంగా మండల కేంద్రంలోని సింగారపు శ్రీనివాస్ భార్య సింగారపు శైలజ మంగళవారం రాత్రి గుండె పోటుతో మరణించారు.శైలజ భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి బాధితుడు శ్రీనివాస్ నీ ఓదార్చి,మనో ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ లీగల్ అడ్వైజర్ గుగులోత్ కిషన్ నాయక్,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,నందగిరి భద్రయ్య,రిటైర్డ్ ఆర్మీ తుపాకుల సతీష్ పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ







కొడకండ్ల,ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండలం కేంద్రంలో మండలని హరిజన వాడలో ఉన్న మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుదవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో పాటు పడుతుందని అన్నారు.కార్యక్రమంలో 26 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.దీనిలో మొదటి బహుమతిని కొంతమంది విద్యార్థులకు, రెండవ బహుమతి మరి కొంతమంది కి , మూడవ బహుమతి ఇతర విద్యార్థిని విద్యార్థులకు పొందారిని తెలిపారు.ఈ బహుమతులను దాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా, డిఈఓగా, ఎంఈఓగా, హెడ్మాస్టర్ గా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

హసన్ పర్తి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ (సూర్య). తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకంలో భాగంగా పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించ బడిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు.హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు హన్మకొండ మండల 1, 2, 56 డివిజన్ల హసన్పర్తి మండల పరిధిలోని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 132 మంది లబ్ధిదారులకు 1 కోటి 34లక్షల 15వేల 544 రూపాయల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బుధవారం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని ఎమ్మెల్యే నాగరాజు గారు అన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. క్యాంప్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.వర్ధన్నపేట మున్సి పాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడి పని చేసిన వివిధ మండలాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.నిన్న ఆరూరి రమేష్ ప్రెస్ మీట్ పెట్టి ఫ్రస్టేషన్లో ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని, తనకు కూడా తిట్టవచ్చని, తాను 35 సంవత్సరాలు పోలీస్ సర్వీస్లో ఉన్నానని, ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకోమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం వర్ధన్నపేట మున్సిపాలిటీలో కలిపిన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, రెండేళ్లలో తిరిగి మేము అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నేతలు పగటి కలలు కంటున్నారని, మా కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి లాగడం సరికాదని అన్నారు. మేమే నైతికంగా గెలిచామని ఆరూరి రమేష్ అంటున్నారని,మా కాంగ్రెస్ పార్టీలో ఉన్న కట్టప్పల వల్లనే బీఆర్ఎస్ పార్టీకి రెండు స్థానాలు వచ్చాయన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో పది సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని, పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఆరూరి రమేష్ ల తాను మండలానికి ఒక గెస్ట్ హౌస్ కట్టుకోలేదని, ఆరూరి రమేష్ గురించి వారి పార్టీలో ఉన్న నేతలే చెప్పారని, వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని సూచించారు. తాను అనునిత్యం వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు సాగుతునామన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, వంద పడకల ఆసుపత్రి, వర్ధన్నపేటకు మున్సిఫ్ కోర్టు మంజూరు చేయించామని చెప్పారు.కాంగ్రెస్ పాలనలోనే వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ కు అనుమతులను మంజూరు చేసి, భూసేకరణ చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి అప్పగించామని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వర్ధన్నపేట ను భ్రష్టు పట్టించిన ఘనత మీది. మా పాలనలో వర్ధన్నపేట 150 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత మా ప్రజాప్రభుత్వానిదన్నారు.పదేళ్ల మీ పాలనలో వర్ధన్నపేటలో జరిగిన అభివృద్ధిపై, రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిపై ఓపెన్ డిబేట్ కు సిద్ధమని ఎమ్మెల్యే చాలెంజ్ చేశారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి, హన్మకొండ తాసిల్దార్ లుపి.కిరణ్ కుమార్ జి.రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగలపెల్లీ తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, 66 డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, కాంగ్రెస్ నాయకులు ఎల్ఐసి ఎల్ఐసి వెంకన్న, వీసం సురేందర్ రెడ్డి, జన్ను రవీందర్, పుల్ల రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, తాళ్ళ మధు, పెద్దమ్మ నరసింహారావు, మేకల ఆనంద, పోతరాజు ప్రభాకర్, జున్ను అశోక్, బీగుళ్ల సురేష్, వల్లల గంగన్న ల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి రూ.10 వేలు జరిమానా

దేవరుప్పుల ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన పైండ్ల అంజయ్య ను బుధవారం జనగామ కోర్టులో హాజరు పరచగా అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ రూ.10 వేలు జరిమానా విధించినట్లు స్థానిక ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనదారులు ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలను నడపొద్దున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే రూ.10 వేలకు తగ్గకుండా భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు పడే ఆస్కారం కూడా ఉందని స్పష్టం చేశారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



దేవరుప్పుల ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని పెద్దమడూర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులు జిల్లా కలెక్టర్ డీఈవో ఎంఈవో ప్రధానోపాధ్యాయులు పిఈటి ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది వంటి వివిధ హోదాల్లో బాధ్యతలు స్వీకరించి పరిపాలనా విధానంపై అవగాహన పెంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మరాణి మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకుని, తల్లిదండ్రులకు, పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బాధ్యతలు నిర్వహించిన విద్యార్థుల ప్రతిభను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. వెంకన్న, పి. ప్రతాప్,జి. సత్యనారాయణ, జి. రోజా, అంగన్‌వాడీ టీచర్లు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా పదోతరగతి విద్యార్థులు



ఆత్మకూరు ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): పదోతరగతి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసి మృతుని కుటుంబానికి అండగా నిలిచినా 1993 పదోతరగతి స్నేహితులు బుధవారం ఆత్మకూరు మండలకేంద్రంలో ఏరుకొండ లింగమూర్తి ఇటీవలే మృతి చెందడంతో వారి కుటుంబనికి పూర్వ విద్యార్థులు వారి కుటుంబాన్ని పరామర్శించి 32000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు.అనంతరం వారు మాట్లాడుతూ కష్టసుఖాల్లో అండగా ఉండేవాడే నిజమైన స్నేహితుడని ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నత్తి ఆనంద రావు,బూర రాజబాబు,రమపీశా మనోహర్,అట్లా కృష్ణమూర్తి,మంతుర్తి కొమురయ్య,ఏరుకొండ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## గణేశునికి అభిషేకం పూజలు



జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ ): జనగాం పట్టణంలో గుండ్లగడ్డ కిష్ట భావి 28 వార్డ్ లో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద బుధవారం రోజున గణేశునికి అభిషేకం నూతన వస్త్రాలు పూలమాలలు తో ప్రత్యేక పూజలు చేసిన వడ్నాల లింగమూర్తి విశాల దంపతులు ప్రత్యేక పూజలతో అయ్యగారు ముంతోజు శ్రీనివాస చార్యులు వార్డ్ ప్రముఖులు పెద్దలు మహిళలు పిల్లలు ఆలయం వద్దకు వేచేసి స్వామివారికి తీరక ప్రసాదాలతో దీప ధూప నైవేద్యాలతో స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు వార్డు భక్తులు మాట్లాడుతూ గుండ్ల గడ్డ కిష్ట బాయ్ అంటే చాలా మహిమగల దేవుడు కోరిన కోరికలు నెరవేర్చే వారు అంతే కాకుండా నిత్య పూజలలో పాల్గొన్నటే విజయాలు జరుగుతున్నాయి అని తెలిపారు.